THE ANDHRA PATRIKA - MADRAS.

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్ పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథ మాల
పోస్టుబాక్సు 212, మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

30-2-30

బెంగాల్ బియ్యాలు
మన్నికకు
ప్రతీకగా
డిస్ట్రిబ్యూటర్లు: వాడుడు
ది సాండర్సు ట్రేడింగ్ కం. విజయవాడ

Regd. No. M, 1118 సంపుటం 38. సంచిక 284 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. శుక్రవారం 18-1-1952 వెం 1 అణా. వారి 0-1-2.

రాష్ట్రంలో మరికొన్ని ప్రధాన ఎన్నికల ఫలితాల ప్రకటన

డా. గ్రాహాంఇంకా ప్రయత్నించాలి

పర్షియాకు అమెరికా సైనిక సహాయ విరమణ

పరస్పర భద్రతా ఒడంబడికపై సంతకం చేయడానికి టెహరాన్ నిరాకరణ ఫలితం

వాషింగ్టన్, జనవరి 15: పరస్పర భద్రతాదట్టానికి అనుగుణంగా జరుపుకున్న ఒడంబడికపై ముసాదిక్ ప్రభుత్వం సంతకంచేయని కారణంచేత అమెరికాప్రభుత్వం పర్షియాకు సైనిక సహాయం నిలుపుదలచేసింది.

పై విషయం వెల్లడిస్తూ విదేశాంగ శాఖ ప్రతినిధి మైఖేల్ మెక్ డెర్మాట్ ఇలా వివరించారు:—

"ఈ సందర్భంలో టెహరాన్ లోని అమెరికన్ రాయబారి లాయ్ హెండర్సన్ పర్షియా ప్రభుత్వంతో సంభాషణలు జరుపుతున్నారు. ఈ సంభాషణల ఫలితంగా పర్షియా కు తిరిగి ఆయుధాల సరఫరా ప్రారంభం కావచ్చు." అయితే అమెరికాతో ఒడంబడికపై పర్షియా ప్రభుత్వం ఇంతవరకు ఎందువల్ల సంతకం చేయలేదో చెప్పడానికి ఆయన నిరాకరించారు. జనవరి 8 వ తేది అర్ధరాత్రిలోగా ఆ ఒడంబడికపై పర్షియా ప్రభుత్వం సంతకం చేయవలసిఉన్నది. కాని ఆ రాత్రివరకు పర్షియా మంత్రి వర్గం అందునిమిత్తమై సమావేశం కాలేదు. ఆ తరువాతకూడా సంతకం చేసేతీలంపు ఉన్నట్లు మొసాదిక్ ప్రభుత్వం సూచించలేదని ఇక్కడి అధికారవర్గాలవారు చెబుతున్నారు."

పరస్పర భద్రతాచట్టంలో విధించిన షరతులను అంగీకరిస్తేకాని అమెరికాప్రభుత్వం ఏ దేశానికి సైనిక సహాయం చేయడానికి వీలు లేదు. కిందటి మంగళవారంవరకు పర్షియా ఆ షరతులను అంగీకరించినట్లే గోచరించింది. పరస్పర సహాయ కార్యక్రమంలో చేరడానికి అమెరికాచే ఆహ్వానింపబడిన 51 దేశాలలో ఇంతవరకు 46 వాటిని అంగీకరించి ఒడంబడికలపై సంతకాలు చేసినవి. తతిమ్మా దేశాలుకూడా త్వరలోనే సంతకాలు చేయగలవని తెలుస్తున్నది. అమెరికా కార్య ఆయుధాలు, యుద్ధ పరికరాల సరఫరాకు మాత్రమే వర్తిస్తుందనిఅధికారవర్గాలవారు సూచిస్తున్నారు.

పర్షియాలోని బ్రిటిష్ కాన్సులేట్సు మూసివేత

బ్రిటిషుప్రభుత్వ అధిక్షేపణ

లండను, జనవరి 16: వచ్చే సోమవారంలోగా పర్షియాలోని బ్రిటిషు కాన్సులేట్సు అన్నిటిని మూసివేయమని పర్షియా ఇటీవల బ్రిటనుకు సూచించినది. పర్షియా సూచన 1857 నాటి ఆంగ్లో-పర్షియన్ సంధికి, అంతర్జాతీయ రాజకీయ సంప్రదాయాలకు విరుద్ధమని అధికారులు పేర్కొనిస్తూ బ్రిటిషు ప్రభుత్వం ఈరోజున పర్షియాకు ఒక లేఖ పంపినది.

ఆ లేఖలో బ్రిటను ఇంకా ఇలా తెలియపరిచినది:- "బ్రిటన్ లో పర్షియన్ కాన్సులేట్సు లేకపోయినప్పటికీ పర్షియాలో కాన్సులేట్సు నిలిపివుంచేహక్కు బ్రిటన్ కు ఉన్నది. 1857 సంధి, అంతర్జాతీయ రాజకీయ సిద్ధాంతాలరీత్యా బ్రిటన్ కు ఉన్న హక్కు లేమీ తప్పుకోలేదు.

"పర్షియా కేబినెట్ మంత్రులలో అక్కడి బ్రిటిషు అధికారులు శోకం వెలుకున్నట్లు పర్షియా చేసిన ఆరోపణ సంపూర్ణంగా నిరాధారమైనది."

టెహరాన్ లోని బ్రిటిషు రాయబారి సర్ ఫ్రాన్సిస్ షెప్పర్డ్ ఈ లేఖను పర్షియా విదేశాంగమంత్రికిఅందచేశారు. ఆ సందర్భంలో పర్షియా తన సూచన ఉపసంహరించుకు నే పక్షంలో, బ్రిటిషు అధికారుల శోకంగురించి పర్షియా చేసే ఫిర్యాదులను పరిశీలించడానికి బ్రిటన్ సంసిద్ధంగా ఉన్నదని సర్ ఫ్రాన్సిస్ షెప్పర్డ్ ఇక్కడి అధికారవర్గాలవారు సూచించారు.

కాన్సులేట్సులోని అధికారులకు హెచ్చరిక

పర్షియా ప్రభుత్వ సూచనకు అనుగుణంగా జనవరి 21 వ తేదీలోగా పర్షి

(2 వ పేజీ చూడుడు)

భద్రతా మండలికి భారతప్రభుత్వ సూచన

పారిస్, జనవరి 16: జనవరి 17 గురువారంనాడు భద్రతాసంఘం సమావేశమైనప్పుడు దానికి ఒక నివేదికను కాశ్మీర్ సమస్యనుగూర్చి సమర్పించాలని డా॥ ఫ్రాంక్ గ్రాహాం భావిస్తున్నారు.

ఈ సమావేశంలో ఇండియా, పాకిస్తానులు రెండూ గూడా డా॥ గ్రాహాం నివేదికనుగూర్చిన తమ అభిప్రాయాలను ప్రకటించగలవని, ఈఅభిప్రాయమును వెల్లడించే నివేదికలను సమర్పించగలవని భావించబడుతున్నది.

ఇండియా భద్రతాసంఘానికి సమర్పించనున్న నివేదిక ఇంకా పూర్తి కాలేదని తెలుస్తున్నది. అయినా ఈ నివేదికలో ఇండియా, డా॥ గ్రాహాం కాశ్మీర్ సమస్యను పరిష్కరించడానికి చేసిన కృషిని అభినందిస్తూ, సైనికోపసంహారం విషయమై ఆయన చేసిన 12 ప్రతిపాదనలలో అంగీకారయోగ్యాలుగా కన్పించని వాటిని అంశాల విషయంలో ఒకేతాటు పడికి విధంగా తిరిగి ప్రయత్నించేయవలసిందిగా కోరగలదని తెలుస్తున్నది. డా॥ గ్రాహాం ఇంతటితో ఈ కృషిని విరమించక, ఇంకా కాశ్మీర్ సమస్యా పరిష్కారం నిమిత్తం ఇతోధిక కృషిని సాగించడం యోగ్యం అని గూడా ఇండియా ఈ సందర్భంలో సూచించవచ్చునని కుంటున్నారు.

పాకిస్తాన్ తన నివేదికలో భద్రతాసంఘం యూనూస్ గ్రాలలో నడిస్తే బాగుంటుందని మూడు మార్గాలను సూచించనున్నట్లు అభిజ్ఞులు చెప్పుకొంటున్నారు. (1) ఇప్పుడు ఒప్పందం కుదర్చి వాటి అంశాలనుగూర్చి భద్రతాసంఘమే తీర్పు ఇవ్వడం (2) రెండు పార్టీలను ఈ విషయమై ఏదో ఒక ఒప్పందానికి రావాలని ఆదేశించి;

2 వ పేజీ చూడుడు)

'కాంగ్రెస్ ప్రతిపక్షాలన్నీ ఏకమైనా దేశైక్యతను సాధించలేవు'

సమైక్య సమష్టి కృషిలేకుండా దేశాభివృద్ధిని సాధింపలేమని నెహ్రూ హెచ్చరిక

అలహాబాదు, జనవరి 16: కాంగ్రెసు అధ్యక్షులు పండిత నెహ్రూ నేటిఉదయం 7 గంటలకు తిరుకూడా ఇందిరాగాంధి, కాంగ్రెస్ కార్యదర్శి లాల్ బహదూరు శాస్త్రిగారలతో కలిసి ఆనందభవనమునుండి బయలుదేరి అలహాబాదు, ప్రతాపఘర్, సుల్తాన్‌పూర్, రాయ్‌బరేలీ జిల్లాలలో పర్యటించారు. త్రోవలోఆయన మూడుసభలలో ఉపన్యసించారు. దేశాన్ని యెదుర్కొంటున్న ముఖ్య సమస్యలను త్రోసిరాజాచేయగోరుతున్న అభివృద్ధి నిరోధకశక్తుల కృత్రిమ ప్రచారమునకు మోసపోవద్దని ఈ సభలలో నెహ్రూగారు ఉద్బోధిస్తూ ఇలా అన్నారు: దారిద్ర్యమును అజ్ఞానమును నిర్మూలించడానికి ప్రజలందరు ఏకంకావాలి. మనమందరమూ ఏకంగా ఉన్నట్లయితే, మనమందరమూ దీక్షగా పని చేసేటట్లయితే ఈసమస్యలను పరిష్కరించడానికి మనంచేసే కృషి సఫలమవుతుంది. ప్రతాపఘర్ సమీపమున ఒక గ్రామంవద్ద చాలామంది గ్రామస్తులు సమావేశమై నెహ్రూకు ఘనస్వాగతం ఇచ్చారు. నెహ్రూగారికి పుష్పమాలలు వేశారు. నెహ్రూగారు ముకుళితహస్తాలతో ప్రజల సత్కారమును స్వీకరించారు.

పండిత నెహ్రూగారు 30 ఏండ్లక్రిందట తన రాజకీయ జీవిత ప్రారంభి దశలో ఈ ప్రాంతాలలోనే కర్షకోద్యమాలు ప్రారంభించారు. బ్రిటిష్ పాలనలో ఈ ప్రాంతాల్లో బోలీసు కాల్పులుగూడా జరిగాయి. ధీరులగా కర్షక జనమును ఉద్బోధిస్తూ పండిత నెహ్రూగారు ఇలా అన్నారు: 150 ఏండ్లనాటి తాలూక్‌దారీ, జమీందారీ పద్ధతులు ఒకటి రెండుమాసాల్లో రద్దవుతవని ఆశిస్తున్నాను. కేవలం కౌలుదారులు చెసినంతమాత్రంచేత వ్యవసాయాభివృద్ధి జరుగదు. దేశవిక్షేమమును రక్షించగలది ఒక్క కాంగ్రెసే అనే నిశ్చయభావం దేశమంతటా పర్యటించిన మీదట నాకు కలిగింది. ప్రతిపక్షవర్గాలన్నీ కలిసి నప్పటికి దీన్ని సాధించజాలవు. త్యాగమువల్లను, కృషివల్లను కాంగ్రెసు భారతజాతి చరిత్రను రచించింది. చారిత్రిక అవసరంవల్ల భారతప్రజలు ఈ ఆయుధాన్ని సృష్టించారు. ఈ ఆయుధంతో మనము రాజకీయ స్వాతంత్ర్యమును సాధించాము. దారిద్ర్యాన్ని, నిరక్షరాస్యతను, రోగమును నిర్మూలించడానికి ఈ ఆయుధాన్ని మనం పూర్తిగా ఉపయోగించుకోవాలి.

నెహ్రూగారు ఉపన్యాసం ముగించిన తరువాతి సోషలిస్టులు సోషలిస్టు పార్టీ కార్యాలయం వారు శోభాతిశయంత్రం ద్వారా, ప్రశ్నలు వేశారు. జనసంఘంవారు ప్రదర్శనలు చేశారు.

స్వంత నియోజకవర్గంలో నెహ్రూ ప్రచారము

పండిత నెహ్రూగారు నిన్న తన నియోజకవర్గములో తూర్పు అలహాబాదు - పశ్చిమజౌనపూరు నియోజకవర్గంలో 8 మహాసభలలో ఉపన్యసించారు. మతాన్ని రాజకీయాలలో ముడిపెట్టవద్దని ప్రజలను హెచ్చరిస్తు పండితుడు ఇలా అన్నారు: కాంగ్రెస్ అని యాచించడానికి నేను ఇక్కడికి రాలేదు. ప్రధానకర్తవ్యమైనదేశ పునర్నిర్మాణంలో నీవు సహాయం పొందడానికి వచ్చాను. దేశసౌభాగ్యాన్ని వృద్ధిచేసి తద్వారా జనసామాన్యము యొక్క జీవిత ప్రమాణమును హెచ్చింపడానికి కాంగ్రెసు చేస్తున్న కృషి స్వార్థపరులకు భయకారణమైంది. ప్రస్తుత ఆర్థిక వ్యవస్థ మారిపోతుందని వారు భయపడి మతిం పేర ప్రజల

(2-వ పేజీ చూడుడు)

కామన్వెల్తు రాజ్యాల డాలరు కొరతపరిష్కారావకాశాలపరిశీలన

లండన్‌లో ఆర్థికమంత్రుల చర్చలు ప్రారంభం

లండను, జనవరి 15: బ్రిటిషు కామనువెల్తులోని 9 రాజ్యాల ఖజానా మంత్రుల మహాసభ నేడు లండనులో సమావేశమైంది. ఈ సభ జయప్రదంగా జరుగవలెనని కోరుచు బ్రిటిష్ ప్రధాని సర్చిలుగారు తిమ సందేశమును ఉత్తర అమెరికానుండి పంపించారు. బ్రిటిష్ ఖజానామంత్రి బట్లరుగారు సభను ఉపక్రమించారు. స్టర్లింగు (బ్రిటిష్ పౌను) ద్రవ్యనల్వలు గల దేశాల సమస్యలను సింహావలోకనం చేశారు. ప్రతిభజానా మంత్రియును తన దేశపు ఆర్థిక వ్యవహార పరిస్థితిని వివరించాడు. ఈ సభ సమావేశము గహనంగా జరుపబడుచున్నది. బ్రిటిషు పౌను ద్రవ్య నూరకపు విలువ క్షీణించకుండా కట్టుదిట్టము చేయు విషయమై సమాలోచనలు జరుగుచున్నవి. సభారంభము మునకు పూర్వము 7 కామనువెల్తు రాజ్యాల ఖజానా మంత్రులను కలిసికొని బ్రిటిషు ఖజానా మంత్రి బట్లరుగారు అరగంటసేపు ఏకాంతంగా మాట్లాడిరి. ఆయా కామనువెల్తు రాజ్యాల తాలూకు లండనులోని హైకమీషనర్లు కూడా ఆయా రాజ్యాల ఖజానా మంత్రులతో సహా హాజరైరి.

ఆస్ట్రేలియాలోని ప్రభుత్వ ప్రతికూలపక్ష నాయకుడు పౌను మారకం విలువను 2.80 డాలర్ల నుండి 2.24 డాలర్లకు తగ్గిస్తే తగ్గించ వచ్చునని అన్నాడు. కాని, పౌను మారకం విలువను ఎంతమాత్రమూ తగ్గించ కూడదని బ్రిటిషుప్రభుత్వం పట్టుదలగా ఉంది.

బ్రిటిష్ వలసరాజ్యాల ప్రభుత్వాలు కూడా తమితరపున కొందరు ఆర్థిక సలహాదారులను బ్రిటిష్ వలసరాజ్యాల కార్యదర్శివద్దకు పంపించినవి.

ఈ కామనువెల్తు రాజ్యాల సభ ఎప్పుడు ముగియునో తెలియదు. దిగుమతుల విషయములో గల నియమ నిబంధనలను మరింత యీ సభవారు కట్టుదిట్టం చేయవలెనే యెడల, ఆ విషయమును ఒక ప్రత్యేకకమిటీ పరిశీలించాలి. రేవు సుంకముల విషయములో 34 రాజ్యాల ఒడంబడిక ఒకటి జరిగింది. గనుక ఆ ఒడంబడిక రాజ్యాల తాలూకు ప్రత్యేకకమిటీ పరిశీలిస్తేనే గాని దిగుమతుల నిబంధనలను కట్టుదిట్టం చేయుటకు పూనుకొన వీలులేదు. పై చెప్పిన కమిటీ ఫిబ్రవరి మాసాంతమున ఆ విషయమును పరిశీలించగలదు.

స్టర్లింగునిల్వల ప్రాంతాలనిల్వ ద్రవ్యం హరించిపోకుండే నిమిత్తమై ఇంకా దిగుమతులను తగ్గించవలెననే విషయములో ఇండియా, పాకిస్తాను, ఆస్ట్రేలియా దేశములు కొదుచున్నవి. భారతదేశానికి తెప్పించుకోవబడే సరకులలో విశేషభాగము ఆహారధాన్యాలనిన్ని, యంత్రసామగ్రులనిన్ని వీటినికూడా దిగుమతి చేసికొనకుండా నిషేధించడానికిగాని తగ్గించడానికిగాని వీలు లేదని భారతదేశం యీ సభలో వాదించింది. పాకిస్తాను, ఆస్ట్రేలియాలోకూడా తమ దేశాభ్యుదయ నిర్మాణపథకములను సాగించడానికి అనేక సరకులను దిగుమతి చేసుకోవలెనని వాదించాయి. పాకిస్తానుకుమాత్రం ఆహార ధాన్యాలను విదేశాలనుండి దిగుమతి చేసికోవలసిన అగత్యం లేదు. 1947 సంవత్సరంనుంచి పాకిస్తాను తన అవసరాలకు మించిన అధికమైన ధాన్యం కలిగిన దేశంగా ఉంది.

రెండు సంవత్సరాల క్రిందట జరిగిన కామనువెల్తు రాజ్యాల ఖజానా మంత్రులసభలో చేసిన నిర్ణయాన్ని ప్రకారంగా డాలరు ప్రాంతాలనుంచి తెప్పించుకొనే సరకులలో నూటికి 25 వంతు తగ్గించవలెనని సూచింపబడెను. కాని ఆ వాదు అంగీకరింపబడిన పద్ధతి ప్రకారంగా కామనువెల్తు రాజ్యాలన్నింటిలో ఏకతీరుగా అట్టి దిగుమతులను డాలరు ప్రాంతాలనుండి తగ్గించుటకు సాధ్యం కాలేదు.

కాకినాడ పార్లమెంటు ఎన్నికలో సాంబమూర్తి, తిరుమలరావుగార్ల ఓటమి

విశాఖపట్నంనుంచి అసెంబ్లీ ప్రతిపక్షనాయకుడు శ్రీవిశ్వనాథంఎన్నిక

ఆంధ్రలో కాంగ్రెస్‌కు మరి మూడు స్థానాలు

మద్రాసు, జనవరి 17: మద్రాసు రాష్ట్రశాసనసభలోని మొత్తం 375 స్థానాలలోనూ, యివాళటివరకూ 153 స్థానాల ఫలితాలు ప్రకటింపబడినవి. ఇందులో కాంగ్రెసుకు 63 స్థానాలు లభించాయి.

పార్లమెంటులో యీ రాష్ట్రానికి ఉన్నమొత్తం 75 స్థానాలలోనూ, యిప్పటికి 16 స్థానాల ఫలితాలు ప్రకటింపబడినాయి. ఇందులో 9 స్థానాలు కాంగ్రెసు గెల్చుకొన్నది.

కాకినాడ నియోజకవర్గంనుంచి కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ చెలికాని రామారావు సాంబమూర్తి (ప్రజాపార్టీ) తిరుమలరావు (కాం) గార్లను వోడించారు.

రాష్ట్రం మొత్తంమీద నిన్న యివాళ ఫలితాలు ప్రకటింపబడిన 25 అసెంబ్లీ స్థానాలలో దక్షిణాదిన కాంగ్రెసుకు ఎక్కువ స్థానాలు లభించాయి. ఆంధ్రలో 11 స్థానాలకు 8 స్థానాలు మాత్రమే కాంగ్రెసుకు దక్కినాయి. ఇవాళ ఆంధ్రదేశంలో సోషలిస్టుపార్టీకి ప్రథమ విజయం లభించింది. ఇది ఆలమండనియోజకవర్గంలో కొకర్లపూడి విజయనారాయణ పద్మనాభరాజుగారి ఎన్నిక.

ఆనపర్తి, కదిరి, దుగ్గిరాల నియోజకవర్గాలలో కాంగ్రెసు అభ్యర్థులు గెలిచారు. విశాఖపట్టణంలో, ప్రజాపార్టీ అభ్యర్థి కె వెంకటి విశ్వనాథంగారు ఎన్నికైనారు. మిగతా నియోజకవర్గాలలో ప్రజాపార్టీ, కమ్యూనిస్టు, స్వతంత్రతి అభ్యర్థులు గెలిచినారు.

రాష్ట్రంలో విభిన్నపార్టీల బలాబలాలు

ఎసెంబ్లి: కాంగ్రెసు 63, కమ్యూనిస్టు పార్టీ 22, ప్రజాపార్టీ 14, కృషికార్ 7, సోషలిస్టు 2, షె. ఫె. ఫెడరేషన్ 2, స్వతంత్రులు 25, యితరపార్టీలు 18.

ఆంధ్రలో: కమ్యూనిస్టు 16, కాంగ్రెసు 14, ప్రజాపార్టీ 10, కృషికార్ పార్టీ 7, సోషలిస్టు 1, నిమ్నజాతుల ఫెడరేషన్ 1, స్వతంత్రులు 9, మొత్తం 58.

పార్లమెంటు స్థానాలు

నెల్లూరుపార్లమెంటరీనియోజకవర్గంనుంచి, స్వతంత్రతి అభ్యర్థి బెజవాడ రామచంద్రారెడ్డిగారు కోట్ని సెలారిబిలో ఎన్నికైనారు.

కాకినాడ పార్లమెంటు నియోజకవర్గంనుంచి కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి చెలికాని రామారావుగారు ఎన్నికైనట్లు తెలియవచ్చింది. అయితే అధికారిత్వ యింకా ప్రకటింపబడలేదు. బహుశా ఈ రాత్రి అధికార

(2-వ పేజీ చూడుడు)

ఇండియా-బర్మా హద్దులో కమ్యూనిస్టు దాడి

కొహాలు, జనవరి 16: ఇండియా-బర్మా సరిహద్దులో ఇండియాలో చేరిన యింఫాలు కు 69 మైళ్ళ దూరంలో బర్మాలో చేరియున్నటాయు అచే ఊరిమీదకు 100 మంది బర్మాలోని తిరుగుబాటు దారులైన కమ్యూనిస్టులు గత ఆదివారం దండెత్తినట్లు అచటి బర్మా గవర్నమెంటు ప్రజలకు పోలీసు స్టేషనును లూటీ చేశారు. చాలా గుర్రాలు తీసికొని పోయినారు. కమ్యూనిస్టులకు బర్మా సైనికులకు భీకరంగా యుద్ధంకూడా జరిగింది. ఒక పోలీసు మరణించాడు.

ఇండో చైనాలో ఫ్రెంచి రక్షణ శ్రేణి విధ్వంసం

హాంకాంగ్, జనవరి 15: ఇండో చైనాలో టాంకింగ్ డెల్టా ప్రాంతంలో వల్లనది తీరంపై లోగడ నెలకొల్పబడిన ఫ్రెంచి రక్షణ శ్రేణిని పంపూర్ణంగా ధ్వంసంచేసినట్లు వియట్ మిన్ సైన్యాధికారులు ఈరోజున ప్రకటించారు. ఇటీవల మృతిచెందిన ఫ్రెంచి సైన్యాధిపతి జనరల్ జీన్ డీలాటర్ డీలాటిన్ను ఆరక్షణ శ్రేణి నెలకొల్పారు.

హోబిన్ రాష్ట్రంలో అధికభాగం తమ పరిచుకున్నట్లు హోబిన్ టిఫుంలీ నగరాన్ని చుట్టుముట్టినట్లుకూడా వియట్ మిన్ సైన్యాలు ప్రకటించినవి. హోబిన్ రంగంలో ఫ్రెంచిసైన్యాలకు విశేషమైన నష్టాలు సంభవించినట్లు

గంటల పంచాంగం

ఖర సం॥ పుష్య బ॥ షష్ఠి
1952 సం॥ జనవరి 18 శుక్రవారం
శు॥షష్ఠి రా 11-13 ఉ॥ 10-56 వర్జ్యం రా 7-48 ల 9.30 కు.
బ॥ సప్తమి జనవరి 19 శనివారం
శ॥ సప్తమి రా 11-42 మ॥ స్త ప 12.17 వర్జ్యం రా 8-30 ల 10-8 కు.

ఆంధ్రపత్రిక

ఒకరు లేయని యొసరించిన సరవం.
యత్రియము తన మనంబున కగు దా
వారుంబు నవిచేయుటకునికి పరాయణము
పరమధర్మపథముం కెల్లన్. (మహాభారతము)

ఖర సం॥ పుష్య బ॥ షష్ఠి
శుక్ర వారం

నూనె సమస్య

గత వారంరోజులలో జరిగిన సంఘటనలను బట్టి చూస్తే, పర్షియా నూనె సమస్య ఇంతలో సంతృప్తికరంగా పరిష్కారమవుతుందనే ఆశాభావమేమీ కనిపించడంలేదు. కెహరాన్‌లోని బ్రిటిష్ రాయబార కార్యాలయానికీ, పర్షియన్ ప్రభుత్వానికీ మధ్య జరిగిన ఉత్తరప్రత్యుత్తరాల క్లిష్ట పరిణామమే ఇందుకు ఒక కారణం. పర్షియాలో పనిచేస్తున్న తోమ్మిది బ్రిటిష్ 'కాన్సులేట్' కార్యాలయాలను జనవరి 21-వ తేదీలోపుగా మూసివేసే తీరాలని కెహరాన్ ప్రభుత్వం బ్రిటిష్ రాయబారికి అంత్యసందేశాన్ని అందజేసింది. తమ దేశ అంతరంగిక వ్యవహారాలలో బ్రిటిష్ [illegible] ప్రవేశించాలని [illegible] తమ బ్రిటిష్ ఉద్యోగులందరూ తమ ఉద్యోగ ధర్మాలను సైతం అతిక్రమించి పర్షియా స్వాతంత్ర్యానికే ముప్పుతెచ్చే ధోరణిలో ప్రవర్తిస్తున్నారనీ, అందుచేత వారి కార్యాలయాలను మూసివేయక గత్యంతరం లేకపోతున్నదనీ మొసాదిక్ ప్రభుత్వం ఈ అంత్యసందేశంలో స్పష్టపరిచింది. బ్రిటిష్ రాయబారి సర్ ఫ్రాన్సిస్ షెప్పర్డ్ ప్రధాని మొసాదిక్‌ను దర్శించి, కార్యాలయాల మూసివేతకు సంబంధించిన నిర్ణయాన్ని రద్దు చేయవలసిందని కోరగా, "నా దేశ వ్యవహారాలపై నేను అధ్వర్యం వహించినంత కాలం ఈ నిర్ణయానికి తిరుగువుండదు. పర్షియన్ శాసనసభ నా ప్రభుత్వాన్ని త్రోసి రాజని మరొక ప్రభుత్వాన్ని అధికారంలోకి తేగలిగితేనే మీ కోర్కెలు నెరవేరడానికి వీలువుంటుంది," అని డా॥ మొసాదిక్ ఖండితంగా బదులు చెప్పాడంటే ఈ విషయమై ప్రస్తుత పర్షియన్ ప్రభుత్వం ఎంత పట్టుదలతోవున్నదీ బోధపడుతుంది. దేశ అంతరంగిక వ్యవహారాలలో తమ ఉద్యోగులు ఏ విధమైన ప్రమేయాన్నీ పెట్టుకోవడం లేదనీ, కెహరాన్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు నిజమైనవి కావనీ, బ్రిటిష్ రాయబారి స్పష్టీకరిస్తున్నప్పటికీ, పర్షియాలో ప్రస్తుతం ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితులు బ్రిటిషువారిని బలవరిచేవిగా లేవు. ఒకప్పుడు పర్షియా శాసనసభకు వెలుపల తంకేమాత్రం భద్రత లేదని వాదించి శాసనసభలోనే మకాం పెట్టిన ప్రధాని మొసాదిక్ ఇప్పుడు, శాసనసభలోనే తన కేవిధమైన భద్రతా లేదని మజ్లిస్ సమావేశాలకు హాజరుకావడమే మానివేశారంటే, పరిస్థితులు ఎంత విపరీతంగా మారిపోయినవో ఊహించవచ్చు. పర్షియా రాజు షాతో ప్రధాని మొసాదిక్ సంబంధాలుకూడా ఏమంత సమంజసంగా లేవు. మొదట ఏర్పడిన సహృదయతి స్థానాన్ని ఇప్పుడు పరస్పర అవిశ్వాసం ఆక్రమించినట్లు స్పష్టపడుతున్నది. అమెరికాతో పర్షియా కువున్న స్నేహవాంఛను పాడుచేయవద్దనీ, సవ్యమైన విధానాలను అనుసరించవలసిందనీ షా ఇటీవల ప్రధానిని ఆజ్ఞాపించడం కూడా ఈ అవిశ్వాసం వల్లనే జరిగివుంటుంది. ప్రధాని మొసాదిక్ ఇటీవల రెండుసార్లు షాతో సంప్రదించాలని అభిలషిస్తే, షా అందుకు రెండుసార్లూ నిరాకరించడంకూడా జరిగిందట. "రాజభవనం ఇప్పుడు బ్రిటిషు ఏజంట్ల పాలిటికి కేవలం మాక్కాగా పరిణమించింది," అని కొన్ని పర్షియన్ జాతీయ పత్రికలు విమర్శిస్తున్నవంటే, రాజు ప్రధానుల సంబంధాలు ఎంతటి విషమావస్థకు వస్తున్నవో బోధపడుతున్నది.

పర్షియా అంతరంగిక వ్యవహారాలు ఈవిధంగా వుండగా, పరస్పర భద్రతా చట్టానికి కెహరాన్ గడువులోపుగా (జనవరి 8) సమ్మతించని కారణంచేత, మామూలుగా పర్షియాకు అందజేసే ఆయుధ సామగ్రి సరఫరాను అమెరికా నిలిపివేసింది. అమెరికా ప్రభుత్వం ప్రకటించిన ఈ నిర్ణయం బ్రిటిషు 'కాన్సులేట్' కార్యాలయాల మూసివేతకు ప్రతీకార చర్యలని భావించడానికి వీల్లేకపోయినప్పటికీ, మొత్తంమీద ప్రధాని మొసాదిక్ ఇంటా బయటా కూడా అతి క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తున్నమాట నిజం.

అబడాన్ నూనె బుంతాగారం వున్న ఖుజిస్థాన్ రాష్ట్రంలో పర్షియా ప్రభుత్వం ఆయంత్రాగారాన్ని భస్మీపటలం చేయడానికి కుట్ర జరిగిందనే కారణంమీద కొత్త ఎన్నికలను నిలిపివేసింది. ఈ విధ్వంసకశక్తులు మరీ బలవడకపూర్వమే మొసాదిక్ ప్రభుత్వం బ్రిటన్‌తో ఏర్పడిన ఈ నూనె సమస్యను పరిష్కరించుకోవలసిన అవసరం ఎంతైనా వున్నది. మధ్యప్రాచ్య రక్షణ సమస్యకు అత్యంత ప్రాధాన్యాన్ని ఇచ్చే చర్చిల్ ప్రభుత్వం సవ్యమైన ధోరణిని అనుసరించి నప్పుడే ఇట్టి పరిష్కారం సాధ్యం. లండన్, కెహరాన్ రాజకీయ సంబంధాలు కూడా పూర్తిగా తెగతెంపులు గాక పూర్వమే ఇబుపర్షియాను, అటు బ్రిటనును ఒకరాజీకి తేవలసిన నైతిక బాధ్యత అమెరికాపై వున్నది.

ఆంధ్రా ఫైనల్ ఎం. బి., బి. ఎస్. పరీక్షా ఫలితాలు

వాల్తేరు, జనవరి 12: గత డిసెంబరులో ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు జరిపిన ఫైనల్ ఎం. బి., బి. యస్. పరీక్షలో వుత్తీర్ణులైనవారి నెంబర్లు:

1 వ భాగం

262 టు 66 68 70 71 74 76 టు 80 85 86 89 90 92 98 95 టు 303 7 టు 12.

ఫారెన్‌సిక్ మెడిసిన్‌లో
265 81 84 87 88 305 6.

అప్తాల్మాలజీలో
267 73 91 304.

2 వ భాగం

ద్వితీయ శ్రేణి: 290 92 93 95 96 97 99 312 14 15 22 24 టు 26 27 29 30 32 33 35 36 39 43 45 టు 47 50 టు 56 60 61 64 65 66.

మెడిసిన్‌లో
286 88 89 303 4 8 23 31 37 40 41 42 48.

సర్జరీలో
289 91 301 4 7 9 316 టు 21 23 38 40 టు 42 44 48 49 59 63.

అబ్‌స్టెట్రిక్స్, గైనకాలజీ
284 86 87 301 2 4 7 టు 11 16 టు 21 36 49 59 63.

గ్రామాలు ఇంకా ప్రయత్నించాలి

(1-వ పేజీ తరువాయి)

అందుకు 6, 7 వారాల గడువు పెట్టి, ఆ గడువులోపల కనుక వీరు ఒక ఒప్పందానికి రాకపోతే, ఈ విషయాన్ని అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పుకు నివేదించడం (8) అదీ ఇదీ కాకపోతే, కాశ్మీర్‌ను కొంతకాలంపాటు సమితి ధర్మకర్తృత్వం క్రింద వుంచడం.

అయితే పాకిస్తాన్ చేయనున్న ఈ ప్రతిపాదనలపట్ల భద్రతా సంఘం సభ్యులెవ్వరూ గూడా ఔత్సుక్యాన్నిగాని, ఉత్సాహాన్నిగాని ప్రదర్శించడంలేదు. ఇది పాకిస్తాన్ వారికి కొంత నిరుత్సాహం కల్గిస్తున్నది. ఇండియాలో ఎన్నికలు జరుగుతూఉండగా ఇట్టినూచనలు బలపరచడం యోగ్యమని సమితిసభ్యుల్లో ఎవ్వరూ భావించడంలేదు. అదీకాక కాశ్మీర్ విషయమై ఇప్పుడు ఒకనిర్ణయం అంటూ చేయడంకూడా వీరికి ఉచితంగా కన్పించడంలేదు.

అమెరికా యప్పుడు ఇండియాపట్ల ఔదార్యాన్ని ప్రకటిస్తున్నట్లు కన్పిస్తున్నది. మధ్యప్రాచ్యంలో తనకు యేర్పడ్డ కష్టాలలో పాకిస్తాన్ చూపిన వైఖరితో బ్రిటన్‌కు ఆ దేశంఅంటే మొఖంమొత్తినట్లు తోస్తున్నది. అదీకాక ఇరాన్, ఈజిప్టు, ఇండోనీషియా, ఇంకా యితరమైన ముస్లిం రాజ్యాలన్నీ ఇండియాపట్ల పాటు కోశభావం వహించివుండటం గూడా బ్రిటన్‌యొక్క వైఖరిలో యీమార్పు రావడానికి కారణంఅని కొంతమంది అంటున్నారు.

గ్రహాం రెండోరిపోర్టును గూర్చి పూర్తిచర్చ జరుగుతుందా అంటే, జరక్క పోవచ్చుననే, భారతప్రతినిధి వర్గం సమీపచరులైన వారు అంటున్నారు. ఇట్టి చర్చయే దన్నా జరిగితే, యీ నెలచివరిలో జరగవచ్చునంటున్నారు.

కాశ్మీర్ రివెన్యూమంత్రి అభిప్రాయం

బొంబాయిలో పత్రికా విశేషకులతో మాటలాడుతూ సమితి సైనిక పరిశీలనక్రింద జనవాక్యం నిర్ధరింపబడాలన్న షాకుతో పాకిస్తాన్ సైన్యాల స్థానంలో విదేశీ సైన్యాలను కాశ్మీర్‌లో పెట్టాలని సమితి ఆలోచిస్తున్నదని కాశ్మీర్ రివెన్యూమంత్రి ఎం. ఏ. షేగ్ నే డెప్పట ఉద్ఘోషించారు. కాలగుణ సంవత్సరాలుగా పాకిస్తాన్ సైన్యాలు ఇండియా భూభాగంలో తిష్ఠ వేసివున్నాయి. ఇది అంతర్జాతీయ ధర్మానికి పూర్తిగా విరుద్ధం. మనదేశాన్ని ఒక విదేశీయుడువచ్చి ఆక్రమించుకోగా, ఇదుగో ఇప్పట దురాక్రమణ జరిగింది, విచారించండి అని మనం సమితివద్దకుపోయాం. సమితి ఏమిచేస్తున్నదంటే, ఈ విదేశీ సైన్యాలకు తోడుగా మరికొన్ని విదేశీ సైన్యాలను పంపిస్తున్నది అని ఆయన అన్నారు.

నెహ్రూ హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

ను తప్పుత్రోవలో పెట్టడానికి ఎన్నికల పోటీలోనికి దిగారు. దారిద్ర్యాన్ని రూపు మాపడానికి శ్రామికులు ఏకం కాకపోండా చేయడమే వారి ఉద్దేశ్యము."

అనేక ప్రదేశాలలో గొప్ప జనసమూహాలు పండితునికొరకు ఆపారు. పాలేపూరు ముస్లిములు పండితునికి ఆహ్వానపత్రి సమర్పించారు. హనుమాన్ గంజ్ కిపల్లీ త్రోవలో పల్లెవారు నెహ్రూకు స్వాగతమిచ్చారు.

మత తత్వంపై యుద్ధం ప్రకటించాలి

లక్నో, జనవరి 11: మత తత్వంపై యుద్ధం ప్రకటించాల్సిందని కాంగ్రెస్ మహాసభాధ్యక్షులు పండిత నెహ్రూగారు నేడు యిచ్చట బ్రహ్మాండమైన సభలో ప్రసంగిస్తూ ఉద్ఘోషించారు.

అలహాబాదు లక్నోలమధ్య వున్న నాల్గు జిల్లాలలో పర్యటించి నేడు యిక్కడికి వచ్చిన పండిత నెహ్రూగారు మహాసభలో ఉపన్యసిస్తూ స్వార్థపరులయినవారు, ముఖ్యంగా జమీందార్లు పెట్టుబడిదార్లు మతం పేర కాంగ్రెసు ఆర్థిక విధానాన్ని ప్రతిఘటిస్తున్నారని చెప్పుతూ ఇలా అన్నారు: "దేశంలో అనేక మతాలవారు కులాలవారు ఉన్నారు. ఐనప్పటికీ భారత దేశము విదేశీయుల దురాక్రమణకు గురికాకుండా వుండవలసిన యెడల దృఢమయిన జాతీయైక్యం వుండాలి. మత భేదాలకు భాషా భేదాలకు, కులభేదాలకు ప్రాధాన్యమిచ్చి జాతీయైక్యమును ధ్వంసం చేసేవారు ప్రజలకు శత్రువులు. వారిని కఠినంగా అణచివేయాలి. భారతప్రజలు యీ మతసంస్థల పనులను అంగీకరించి వారివాడిని యెదుర్కొని తమ ఐక్యతను రక్షించుకోవాలి."

విజయవాడలో పోలింగ్

పార్లమెంటుస్థానానికి హరీంద్రనాథ్ ఛటోపాధ్యాయ గెల్పే సూచన

విజయవాడ, జనవరి 17: విజయవాడ పార్లమెంటుసీటుకు అనుబంధించివున్న విజయవాడ, తిరువూరు, కంచికచర్ల, జగ్గయ్యపేట, మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గాలలో నిన్న పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. విజయవాడ నియోజకవర్గంలోని పైడూరిపాడులో ఓటు పెట్టెలను ఏర్పాటుచేయటంలో జరిగిన ఎడతెగని పొరపాటుమూలంగా అక్కడ మళ్ళీ పోలింగ్ జరగవచ్చు. అన్నిచోట్లా రాదాపు 60% దాకా ఓట్లు పోలైనట్లు నిష్పక్షపాతంగా చెప్పవచ్చు.

పోలింగ్ యించుమించుగా నిర్మితకాలానికే ప్రారంభమైంది. అప్పటికప్పుడే అన్ని బూత్‌లఎదుట పొడుగాటి 'క్యూ'లు వున్నాయి. స్థానికంగావున్న పార్టీలవారు తమకే ఓటు వేసేవారిని పోలింగ్ బూత్‌ల ఎదుట పరుపగా నిలబెట్టారు. ఏదో ఫలానా పార్టీ కంటూకాక చెదురుగా ఓటు వేసే పస్తుతిత్వంవున్న వారి ఓట్లు మధ్యాహ్నం 3 నుంచి పడ నారంభించాయి.

విజయవాడ, తిరువూరు, కంచికచర్ల నియోజకవర్గాలలో విజయం తమదేనని కాంగ్రెసువారు ఆశిస్తున్నారు. జగ్గయ్యపేట, మంగళగిరి నియోజకవర్గాలలో విజయం తమదేనని కమ్యూనిస్టులు అనుకొంటున్నారు. ప్రజాపార్టీవారు కూడా విజయవాడసీటు తమదే అనుకొంటున్నారు.

ఈ ప్రాంతాలలో పోలింగ్ యింత ప్రశాంతంగా జరిగిందంటే అందుకు ముఖ్యకారణం ఓటర్లు, పోలింగ్ వుద్యోగులు తమ తమ విధులమేరకు నడుచుకోవటమే. చాలాచోట్ల రాజకీయ పార్టీలవారు కొందరు ఆసక్తిగా ప్రవర్తించారనకతప్పదు. పోలింగ్ బూత్‌ల దరిదాపుల్లోనే యీ పార్టీలవారు చేరి ఓటర్లను తమపార్టీకే ఓటు చేయమని బ్రతిమాలటం, వివాదాలు చేయటం సాగించారు. వివిధపార్టీల బాడ్జీలు తగిలించుకొని రోజంతా ఖుషీగా గడిపారు. కొండపల్లిలో పర్రకారు వాలంటీర్లు ఓటి వేయవచ్చిన వారిచుట్టూ మూగి, తమ తమ పార్టీ నివాదాలు చేయటం, తమపార్టీ చిహ్నాలు చెవులు గింగురెత్తేట్లు చెప్పటమూ సాగించారు. ఈ రాజకీయాల గందరగోళంలో నుంచీ బయటపడటం ముఖ్యంగా ఆడవాళ్లకు కష్టతరమైంది. ఈ తిదంగమం [illegible] కొన్ని ప్రాంతాలలో [illegible]

విజయవాడ పార్లమెంటుసీటుకు [illegible] హరీంద్రనాథ ఛటోపాధ్యాయ [illegible] ఎక్కువ ఓట్లు పడ్డట్టు తెలుస్తున్నది. కంచికచర్ల అసెంబ్లీసీటు [illegible] లెక్కింపు రేపు ఆరంభమౌతుంది.

(స్వ. వి.)

విజయవాడ నియోజకవర్గంలోని పైడూరిపాడు పోలింగు కేంద్రంలో జరిగిన పొరపాటు గురించి ప్రధాన ఎన్నికోద్యోగి వెంకటేశ్వరన్ గారు ఢిల్లీలో ఎన్నికల కమిషనర్‌కు నివేదించారని, వారి అభిప్రాయం తెలియగానే తిరిగి పోలింగు జరుపవలసిన అవసరంవుంటే అవసరమైన ఏర్పాట్లు చేస్తారని విచారించగా తెలుస్తున్నది.

మదరాసురాష్ట్రి ప్రధాన ఎన్నికోద్యోగి ఓటు చేయలేదు

మదరాసు రాష్ట్రంలో 2½ కోట్ల ఓటర్లు పోలుచేయటకు యేర్పాటు చేసిన మదరాసు ప్రధాన ఎన్నికోద్యోగి శ్రీ యస్. వెంకటేశ్వరన్ గారు నిన్న ఎన్నికలో ఓటు చేయలేకపోయారు. తనపేరు ఓటర్ల జాబితాలో లేదనేసంగతి కడపటి సమయంలో ఆయన తెలుసుకొన్నందున నిన్నటి రోజున ఆయన ఓటు చేయలేకపోయారు.

నిన్న నగరంలోజరిగిన ఎన్నికల్లో ఆయనభార్య, వంటమనిషి మాత్రం తమవోటును వినియోగించుకున్నారు. శ్రీ వెంకటేశ్వరన్ ఈరాత్రి పోలింగు యేర్పాట్లను పరిశీలించేనిమిత్తం చిత్తూరు, కడప వెళ్తున్నారు.

బొంబాయి అసెంబ్లీకి 155 మంది కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నిక

వివిధ రాష్ట్రాల్లోని ఎన్నికల ఫలితాలు

బొంబాయి, జనవరి 16: నిన్న ఈవేళకలిసి బొంబాయి శాసనసభకు 64 మంది కాంగ్రెస్ ప్రతినిధులు ఎన్నిక అయినారు. వీరేకాక 6 గురు స్వతంత్రులూ, ఒక సోషలిస్టూ, ఇద్దరు పెజెంట్స్ వర్కర్స్ పార్టీ అభ్యర్థులూ, ఒక కిసాన్ కాంగాల్ పార్టీ అభ్యర్థి కూడా ఎన్నిక అయినారు.

ఎన్నిక అయిన కాంగ్రెసు అభ్యర్థులు ఈ దిగువ పేర్కొనబడ్డారు:

సంగమేశ్వర్ - ఆర్. బి. షిర్కే, అంబేగాం-ఎ. జి. అవాటే, ఆర్మీ-ఎస్. వై. పాటిల్, రాయదుర్గ్-హెచ్. వై. ముంబరడ్డి, సాంగ్లి-వి.బి. పటేల్, తిస్‌గాం-డి.బి. నూర్యవంశీ, హోలేలీథోండ్ జనరల్-ఎం.డి. జాగర్, రిజర్వు-జి.ఎస్. ఖరట్, బోపెర్‌గాం-జి. ఎస్. బార్టాకే, అహమద్ నగర్ సిటీ-వి. జి. కూకే, పట్టన్-డి. ఎస్. దేశాయ్, కంకావ్లి - బి. కె. రానే, గఢింగ్లాజ్-ఎం. డి. శ్రేష్ఠి, దాపోలీ ఖేడ్-వాజుద్దీన్ అహ్మద్ పార్కర్, సద్దపూర్ సిర్సీమండ్గోడ్ - తిమ్మప్ప హెగడ్, జంబుసార్-సి.ఎం.పటేల్, గోకాక్-ఎ. ఆర్. పాంచగన్వీ, బాలాసినోర్ కపాడ్‌గంజ్-సి. జె. జెథాన్, మహ్సానా-పౌత్ - కె. బి. పటేల్, అహమదాబాద్ సిటీ (4)- మహమ్మద్ పరిఫ్‌చిషా, పోర్బందర్ (1)- శిభాయ్ పటేల్, శివగాం-టి.ఎస్. భర్త, అటికోటబిల్గి-సి. జె.అంబ్లీ, బాగల్‌కోట్-బి. టి. మూర్నల్, సంఘేడా-బి. జి. తాడ్వీ, సంతిబ్నార్ రాధన్‌పూర్ పసే-మానిక్‌లాల్ వఖారియా, జంఖండీ-రాసప్పజట్టీ, బెల్గాంయూరల్-ఎస్.బి.భోసలేవరక్‌కు(తే), మోదసమేఖ్ రాజ్ —ఆర్. పి. సోనీ; మహమదాబాద్-ఎం. సి. మోడీ; లెస్గుసిద్దపూర్ ఈస్టుపట్టన్-దయ్‌లాల్‌పటేల్; కోరేగాం-శంకరావుఘర్కే; పాబోరా-జలాల్పింగ్ పాటిల్; థోయిర్ లందుర్నావ్-ఎ. ఆర్. పవార్; బోర్బాద్ (2)-ఐ.కె. బాబ్దా; ధందూకా-సులాంరసూల్; ఆర్మీ-చికోడీ-పి. హెచ్. సుంజాల్; కవాటేనుమాన్‌కల్; జి. డి. పాటిల్; ఉమానాపూర్ జనరల్-దత్తాజీ దేశముఖ్; రిజర్వు - ఎల్. బి. భింగార్దవే; ముద్దెబీహల్-పి.జి.సిద్ధాంతి హావేరీ-జి. వి. హల్లికెరి; విజాపూర్ సౌత్-ఎం. పి. పటేల్; వడియాడ్ సౌత్ - బాబూభాయ్‌పటేల్; పారోలా-బి. డి. దేశముఖ్, అహమదాబాద్ (4)-జనరల్-సోమ్‌నాథ్ దావే; రిజర్వు-[illegible]; కొన్నూర్ - కె. ఎ. [illegible]; ముందరిగి - సి. ఎస్. [illegible]; షోలాపూర్-మాధవ్‌పాటిల్; [illegible] జనరల్ - షేక్‌గులాం [illegible] రిజర్వు - బి. బి. కంబారే; పురందర్-ఎం. ఎస్. మెహరే; ఖుమదల్ ధారీఅంభా - ఎం. బి. సెంజియా; ఘాఘోడోడినార్ - బి. బి. భగవాన్.

దీసాధనేరా—పోపత్ లాల్ జోషీ స్వతంత్రులు:- బెల్గాం పరిసరాలు-బి. కె. దాల్వీ; ఇడార్ - మహారాజ కుమార్ దలీప్ సింహజీ; రాయ్‌బాగ్ చిక్కోడీ - వి. ఎల్. పాటిల్; కల్యాణ్ సెంట్రల్—ఖాన్‌చంద్ మాన్సుఖానీ; హోఖడవాడా షహాపూర్ జనరల్—బి. ఎన్. షాహ్; టి. ఎస్. జాంధల్ బర్సీమంధా నుంచీ, పాహువాడీ నుంచి రంగరావ్ పాటిల్ పెజెంట్, వర్కర్స్ పార్టీ తరపున ఎన్నిక అయినారు.

సోషలిస్టు అభ్యర్థి కె. బి. పూర్సీ అంకోలా-కార్వార్ నుంచీ కిసాన్ కాంగార్ ప్రతినిధి వి. ఎన్. పాటిల్ ఈస్టుసతారానుంచీ ఎన్నికఅయినారు.

మరొక 5 గురు కాంగ్రెసు అభ్యర్థుల ఎన్నిక

బొంబాయి, జనవరి 17: ఈవేళమరి 5 గురు కాంగ్రెసు ప్రతినిధులు ఎన్నిక అయినారు.

దేహ్‌గాంనుంచి జీవక్‌లాల్ ఖాడీదాస్, మెహసానా-తాలోడా-అక్రానీ వెస్టు-మహేంద్ర నుంచి జనరల్ స్థానానికి వి. హెచ్. పాటిల్, రిజర్వుస్థానానికి జె. పి. వాల్వీ, చోర్యాసీ నుంచి కల్యాణ్‌జీ పాటిల్, ముగద్-శీపద్మన్ నుంచి బి. యస్. దీక్షు కాంగ్రెసు తరపున ఎన్నిక అయినారు.

అహమదాబాద్ సిటి—భవానీ శంకర్ మెహతా; పూనాసిటీ సెంట్రల్—వి. కె. పాతే; సోలాపూరుభాషుడ్—ఎం. ఎస్. సావంత్; ఇస్లాంపూర్—ఎస్. డి. పాటిల్.

బిలోలీలో కాంగ్రెసు విజయం

పోటీచేసిన ముగ్గురికీ ధరావతు నష్టం

హైదరాబాదు, జనవరి 17: బిలోలీ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి నారాయణరావు నరసింగరావుగారు తనతో పోటీచేసిన ముగ్గురికీ డిపాజిట్లు పోగొట్టి సంస్థాన శాసనసభకు ఎన్నికైనారు. ఈ నియోజకవర్గంలోని వోట్ల మొత్తం 54,480. పోలైనవోట్లు 17,719.

నారాయణరావు నరసింగరావు (కాం) 10,142
ఆనంత కాశీనాథ్ (ఫంటు) 2,735
గోవిందరావు (సో) 2,592
బాపూరావు భగవంతరావు (స్వ) 2,250

గేవ్‌రాయి—ఫ్రంట్

గేవ్‌రాయిలో ఫ్రంట్ అభ్యర్థి రామారావుగారు గెలిచారు. అక్కడి వోటర్ల మొత్తం 57,496. పోలైన వోట్లు 21,749.

రామారావు (ఫంటు) 11,696
తుకారాం (కాం) 8,891
కృష్ణాజీ గోవిందరావు (స్వ) 1,162

సుల్తానాబాదు-ఫ్రంట్

సుల్తానాబాదులోను ఫ్రంట్ అభ్యర్థియే గెలిచాడు. అక్కడి వోట్ల మొత్తం 58,073 పోలైన వోట్లు 32021.

రాజారెడ్డి (ఫంటు) 19231
హనుమంతరావు (కాం) 8672
జె. ఆర్. గోపాలరావు (సో) 4118

సోషలిస్టు అభ్యర్థి ధరావత్తు కోలుపోయాడు.

పెద్దపల్లిలో ఫ్రంట్

పెద్దపల్లిలో ఫ్రంట్ అభ్యర్థి ఆర్. ముత్తయ్యగారు ఎన్నికైనారు. అక్కడి వోట్ల మొత్తం 59685. పోలైన వోట్లు 32450. (చెల్లని వోట్లు 3)

ముత్తయ్య (ఫంటు) 13901
పి. రామచంద్రరావు (కాం) 9414
పి. శంకరయ్య (సో) 9132

యల్లందులో ఫ్రంట్ సోషలిస్టు అభ్యర్థుల గెలుపు

యల్లందుజంట నియోజక వర్గంలో జనరల్ స్థానానికి ఫ్రంటు అభ్యర్థి కె. యల్. నరసింహరావుగారూ, రిజర్వు స్థానానికి సోషలిస్టు అభ్యర్థి యం. వి. నాగయ్యగారూ ఎన్నికయినారు. ఈ నియోజక వర్గంలోని వోటర్ల మొత్తం 104,917, పోలైనవోట్లు 55,923.

జనరల్:-
కె. యల్. నరసింహరావు (ఫ్రంట్) 27,632
కె. సోమయాజులు (సో) 7,569
ఆర్. శంకరయ్య (స్వ) 5,475

రిజర్వు:-
యం. నాగయ్య (సో) 8,639
పోయం రామగోవిందం (స్వ) 6,608

కుష్టగిలో స్వతంత్రుడు

కుష్టగి నియోజక వర్గంలో స్వతంత్ర అభ్యర్థి ఆందాప్పగారు ఎన్నికైనాడు. అక్కడివోట్లు మొత్తం 47,458 పోలైనవోట్లు 25, 259.

ఆందాప్ప (స్వ) 12,674
రాఘవేంద్రాచారి (కాం) 12,585

పర్షియాకు అమెరికా సహాయ నిరాకరణ

(1 వ పేజీ తరువాయి)

యానుండి వెడలిపోవడానికి సంసిద్ధంగా ఉండవలసినదని కెహరాన్‌లోని బ్రిటిషు రాయబారకార్యాలయం పర్షియాలోని తొమ్మిది కాన్సులేట్సు లోని అధికారులను హెచ్చరించినది.

సర్ ఫ్రాన్సిస్ షెప్పర్డ్ పర్షియా రాజును కలుసుకుని, ఈ పరిస్థితిపై ఆయనతో చర్చిస్తారని తెలుస్తున్నది.

బ్రిటిషు రాయబార కార్యాలయాన్ని మూడా మూసివేయాలని పర్షియా ప్రభుత్వానికి అనుకూలమైన ఒక వార్తాపత్రిక ఈ రోజున సూచించినది.

తెనాలిలో అసెంబ్లీ సీటులో కాంగ్రెసుకే విజయావకాశం

తెనాలి, జనవరి 17: తెనాలి అసెంబ్లీ ఓట్లలెక్కింపు నేటి వుదయం 8 గంటలకు ఆరంభమైంది. మొత్తం పోలైన 45 వేల ఓట్లలో కాంగ్రెసు అభ్యర్థి ఆలపాటి వెంకట్రామయ్యగారికి 19,488 ఓట్లు వచ్చాయి. (పోస్టులో వచ్చే ఓట్లు లేక) ఇంకా నలుగురు అభ్యర్థుల ఓట్లు లెక్కించవలసివున్నది పెద్ద మెజారిటీతో కాంగ్రెసు విజయం తథ్యమనిపిస్తున్నది. (స్వ. వి.)

రాష్ట్రంలో మరికొన్ని ఎన్నికల ఫలితాలు

(1 వ పేజీ తరువాయి)

(ప్రకటన వెలువడవచ్చు.

ఆయా పార్టీలకు లభించిన పార్లమెంటు స్థానాల వివరాలు: కాంగ్రెసు 9, ప్రజాపార్టీ 1, కామన్‌వీలు 1, స్వతంత్రులు 8, ఆంధ్రంలో కాంగ్రెసు 2, స్వతంత్రులు 8.

వివరాలు

నెల్లూరు - స్వతంత్ర

నెల్లూరు దక్షిణనియోజకవర్గంనుంచి పార్లమెంటుకు చెజవాడ రామచంద్రారెడ్డిగారు ఎన్నికైనారు. నియోజకవర్గం ఓటర్లు 852485. పోలైన ఓట్లు 207004

బి. రామచంద్రారెడ్డి (స్వ)	67582
జెన్నెలకంటి రాఘవయ్య కాం	65785
ఇస్కా రామయ్య (స్వ)	54446
బి. కల్యాణసుందరం (స్వ)	19180
చెల్లనివోట్లు	1196

కాకినాడ పార్లమెంటు

కాకినాడ పార్లమెంటు నియోజకవర్గంలో పోలైన ఓట్లు లెక్కింపు ఇంచుమించు పూర్తి అయింది.

కమ్యూనిస్టు అభ్యర్థి చెలికాని రామారావుకు 85901 ఓట్లు వచ్చాయి. మొసలికంటి తిరుమలరావుగారికి 59540 ఓట్లు వచ్చాయి. ప్రజాపార్టీ అభ్యర్థి బులుసు సాంబమూర్తిగారికి 46175 కృషికార్ పార్టీ అభ్యర్థి పి. అప్పారావుగారికి 12816, షె. ఇ. ఫెడరేషన్ అభ్యర్థికి 11005, స్వతంత్రి అభ్యర్థి చింతా సుబ్బారావు గారికి 4397 ఓట్లు వచ్చాయి. స్వ. వి.

శ్రీమతి దుర్గాబాయి ఓటమి

రాజమండ్రి పార్లమెంటు స్థానంలో అభ్యర్థినిగా పోటీచేసిన డిప్యూటి స్పీకరు శ్రీమతి దుర్గాబాయిగారు కూడా ఓడిపోయారని తెలుస్తోంది. వివరాలు ఇంకా అందలేదు.

వెల్లూరు

ఉత్తర ఆర్కాట్ జిల్లా వెల్లూరు పార్లమెంటు నియోజక వర్గం జనరల్ స్థానానికి కామన్‌వీలు పార్టీ అభ్యర్థి డా॥ రామచందర్, రిజర్వుడు స్థానానికి కాంగ్రెసు అభ్యర్థి మధుకృష్ణన్ ఎన్నికయినారు.

యిద్దరు అభ్యర్థులకు డిపాజిట్ పోయింది.

డా॥ రామచందర్ (కె. పి) 118154
ఎన్. ఎస్. వరదాచారి (కాం) 117474
మహమ్మద్ అన్వార్ (స్వ) 117234
కె. యస్. అంబిఅయ్యర్ (కె. యం. పి.) 29207

రిజర్వుడు
మధుకృష్ణన్ (కాం) 139448
కృష్ణస్వామి (షె. త. ఫె) 96045
ఆర్. టి. యస్. మూర్తి 50083

మధుర (కాంగ్రెసు)

ఈ ద్విసభ్యపార్లమెంటు నియోజకవర్గంలో జనరల్ స్థానానికి కాంగ్రెసు అభ్యర్థులు ఎన్నికైనారు. నియోజకవర్గం వోటర్లు 755010. పోలైనవోట్లు-801035.

జనరల్:

కె. బాలసుబ్రమణ్యం (కాం)	195762.
కె. టి. కె. తంగముణి (క)	95086.
ఎస్. ఎ. రహీం (సో)	68019
కౌరుముత్తు త్యాగరాజన్ చెట్టియార్ (కె. ఎం. పి.)	51300.
అర్జున అంబాలం (తమిళనాడు టాయిలర్స్)	16874
బి. యస్. వెంకట్రామన్ (స్వ)	1298
రిజర్వుడు: పి. కట్కల్ (కాం)	189945
ఎ. సార్జంట్ (ఫా. బ్లాక్)	58552
జి. అరులప్పన్ (షె. త. ఫె.)	44341

అరులరికి డిపాజిట్ పోయింది.

రాష్ట్ర అసెంబ్లీ

నియోజకవర్గం వారీగా ఫలితాలు

అనపర్తి (కాంగ్రెసు)

తూర్పు గోదావరిజిల్లాకు చెందిన యీ నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థి పొదల సత్యనారాయణరెడ్డిగారు ఎన్నికైనారు. నియోజకవర్గం

వేలం నోటీసు

ఇందు మూలమున తెలియ చేయునదేమనగా తి 1-4-52 మొదలు తి 31-3-53 ఆఖరువరకు పి॥గో॥ జిల్లా బోర్డు యాజమాన్యమునగల, కేవుల పట్టను, పంతిలలోను సుంకములవసూలు చేయు హక్కులను, తి 8-2-1952 తేదీ మొదలు తి 15-2-52 తేదీ ఆఖరు వరకు, బహిరంగముగా వేలము వేయ బడునని ఇందుమూలముగా ప్రచురణ చేయడమైనది. పాటపాడుకొనదలచు నున్నయెడల వివరములు ఈ జిల్లాలోని పైనేసు ఆశ్రమంటు యింజనీర్లు ఆఫీసులలోగాని, లోకలుఫండు ఇనస్పెక్టర్ ఆఫీసులలోగాని, జిల్లాబోర్డు ఆఫీసులలోగాని, తెలుసుకొనవచ్చును.

(సం) మాగంటిసీతారామదాస్
అధ్యక్షులు.
పి॥గో॥ జిల్లాబోర్డు ఆఫీసు, ఏలూరు.

ప్రకటన

తే 21-8-51 ది ఆంధ్రపత్రికలో మద్దూరు కాపురస్తులు శ్రీ చక్రవర్తుల తాతాచార్లు గారు రాజమండ్రి వైద్యశాలలో మరణించారని ప్రకటించబడినది. మరణించినవారి పేరు వెంకట తాతాచార్యులు కాని. తాతాచార్యులు కాదు. సదరు వెంకట తాతాచార్యులుగారు తే 21-8-51 ది మరణించారు వారు మరణించకముందు ఆనగా తే 11-8-51 ది వారికి పెదతండ్రి కుమారుడును, విజయనగరం కాపురస్తులును అయిన శ్రీమాన్ చక్రవర్తుల తాతాచార్యులు గారికి ఆస్తి సంక్రమింపచేసి ఒక వీలు వ్రాస్తూ 23-5-51 వ్రాసిన వీలును సదరు వెంకట తాతాచార్యులవారు రద్దుపరచినందున యిందుమూలంగా ప్రచురణ చేయడమయినది.

(సం.) సి. తాతాచారి.

నోటీసు

నరసాపురం
సబార్డినేటు జడ్జీ కోర్టులో
O. S. నెం. 61/1947.

వాదులు: పెరుమాళ్ల వెంకటనరసింహం తిదితరులు.
ప్రతివాదులు: (రిసీవర్లు) పెరుమాళ్ల వెంకట్రావు తిదితరులు:

ఇందుమూలమున తెలియపరచు నదేమనగా, నెం. 248/1949 అప్పీలులో హైకోర్టువారిచే నియమింపబడిన రిసీవర్లు, ఎల్. పి. అప్పీలు నెం. 1 ఆఫ్ 1951 లో హైకోర్టువారి ఆజ్ఞానుసారముగా ఒకసంవత్సరముపాటు పశ్చిమగోదావరిజిల్లా భీమవరం తాలూకా కొవ్విడిగ్రామం తాలూకా [illegible] 24.11 లు దాళ్వా భూమి సాగు [illegible] చెయ్య [illegible] వేలం [illegible] చేయుట.

[illegible] సబ్ కోర్టువారి ఎదుట [illegible] తేదీని ఉదయం గం. 11 లు [illegible] మొదలు సాయంత్రం 5 గంటలవరకు [illegible] చేయబడును.

[illegible] పెట్టదలచినవారు తృప్తికర [illegible] పాల్యెన్సీ నిరూపించి, పాటకు [illegible] డిపాజిట్టు కట్టవలెను. గెలు [illegible] పాటదారు పాట మొత్తమును ముందుగా చెల్లించవలెను. భూమిని ఖాళీచేసి, 1952 మే నెల ఆఖరుకు రిసీవరుకు అప్పగింపవలెను. భూమిని స్వాధీనపరచుకొనుటకు ముందు రిసీవరు పేరి పాటదారు కవులు పత్రం వ్రాసి యివ్వవలెను.

(సం.) పెరుమాళ్ల వెంకట్రావు,
(సం.) బొండా రాధాకృష్ణయ్య
రిసీవర్లు.

మద్రాసు నగరంలో అసెంబ్లీ ఎన్నికలు

హార్బర్ నియోజకవర్గం పోటీపై పౌరుల విశేషాసక్తి

మద్రాసు, జనవరి 17: మద్రాసు అసెంబ్లీ అయిదు స్థానాలకు, పార్లమెంటుకు ఒక స్థానానికి నిన్న జరిగిన ఎన్నికలలో మద్రాసుపౌరులు ప్రశాంతంగాను, ఉత్సాహంగాను పాల్గొన్నారు. ఓటర్లలో సగటున 100 కి 50 మంది ఓట్లు పోలుచేశారు. స్త్రీలు పురుషులతో కాంటె మించు మించు సరిసమానంగా ఓట్లు వేశారు. స్వచ్ఛంద సేవకులు ఓటర్లను తెల్లవారుఝామునే పోలుకొలుపు చేయడం సాగించారు.

త్యాగరాయనగరంలో చక్రవర్తి రాజగోపాలాచారిగారు 7-10 గంటల కల్లా తమ ఓటును వేసేశారు. అదేయూరు కర్నాటక గాన కళాశాలలో ఏర్పాటైన బూత్‌లో మంత్రులు బెజవాడ గోపాల రెడ్డి, ఎం. భక్తవత్సలం గారలు, గిండీ కాలేజీలో ఏర్పాటైనబూతులో రాజభవనఉద్యోగులు ఉదయమే ఓటు వేశారు.

అసెంబ్లీకి మైలాపూరునుంచి పోటీ చేస్తున్న సోషలిస్టుఅభ్యర్థి ఎం. ఎస్. అప్పారావుగారు, స్వతంత్ర అభ్యర్థి ఎ. వి. రామన్, కాంగ్రెసు అభ్యర్థి రాజం రామస్వామి మున్నగువారు ప్రొద్దు నే ఎన్నికల బూతులవద్దకు వెళ్లి ఓటింగు సర్రిగా జరుగుతున్నదీ లేనిదీ పర్యవేక్షణ చేశారు.

హార్బరు నియోజకవర్గంలోని ఎన్నికలు ఎల్లా జరుగుతున్నదీ ప్రజాపార్టీ అభ్యర్థి ప్రకాశంపంతులుగారు, కాంగ్రెసు అభ్యర్థి డా॥ యు. కృష్ణారావుగారు వివిధప్రదేశాలను సందర్శించి తెలుసుకున్నారు. అంగప్ప నాయక వీధిలో ఘోషాస్త్రీలు ఎక్కువ ఆసక్తితో వచ్చి పోలుచేశారు. ముస్లిం అభ్యర్థి ఇబ్రహీంగారికి ఎక్కువ ఓట్లు పడ్డాయని అనుకుంటున్నారు.

హార్బరు ప్రాంతాల బూత్‌లో స్వతంత్ర అభ్యర్థి సి. వి. రాజగోపాలాచారి, ప్రకాశం గారలకు, ఓట్లు కొంత సమంగా పడ్డాయన్నారు. కొత్వాలు బజారు, ఏడు బావులు, ఆచారప్పక్ వీధి, కొండితోపు మున్నగు ప్రాంతాల ప్రకాశంగారికి అత్యధిక సంఖ్యాకంగా ఓట్లు పడినవనీ, ముత్యాలపేట, మింటువీధి ప్రాంతాల డా॥ యు. కృష్ణారావుగారికి ఓట్లు అధికంగా పడ్డవని తెలుపబడుతోంది.

ముత్యాలపేట హైస్కూలు కు ఎదురుగాఉన్న ఒక పోలింగు బూతులో ఒక స్త్రీ ఓటరు వేలు ముద్రవయ్యా మంటే ఓటు వయ్యానని వెళిపోయింది.

మద్రాసు కలెక్టరు ఆఫీసు పోలింగు బూతువద్ద ఎవరో కొందరు కాంగ్రెసు అభ్యర్థికే ఓటు చెయ్యాలని బలవంతపెడుతున్నారని ప్రజాపార్టీ అభ్యర్థి పక్షాన పోలీసులకు ఆక్షేపణరాగా, వాగువచ్చి పరిస్థితిని సర్దుబాటు చేశారు. మద్రాసు కలెక్టరు ఆఫీసులోని పోలింగు బూతులో ఇద్దరూ అమ్మకోవల వీధిలో కార్పొరేషను పాఠశాలలోని ఒక బూతులో ఇద్దరూ స్త్రీడ్డివారు ఓట్లుచేశారు.

అచ్చటచ్చట అసలు ఓటరు వచ్చేసరికి ఎవరో వారిపేరిట ఓటు చేసిపోవడం సంభవించింది. ఈ సందర్భంలో పోలీసులు 16 మందిని తమ అధీనంలోకి తీసుకున్నారు. త్యాగరాయనగరులో ఒక బూత్‌లో సాయంత్రం వేళ 60 మంది దాకా ఓటర్లు ఎవరోవారి పేరిట ఓటు చేసి పోయినందున వాళ్లు తిరిగి పొవలసివచ్చింది. అక్కడే ఒక స్త్రీ ఓటరు తాను 'సైలు ఇంజను' పెట్టెలో ఓటు వేస్తుంటే ఎవరోలాక్కొని పోతే పెట్టెలో ఓటు వేశారని గల్లంతుచేసింది.

ఆంధ్రజిల్లాలలో ఎన్నికల రోజువారీ ఫలితాలు

జిల్లా		కాంగ్రెసు [149]	ప్రజాపార్టీ [79]	కృషికర్ లోక్ పార్టీ [61]	కమ్యూనిస్టు పార్టీ [61]	సోషలిస్టు పార్టీ [68]	నిన్నటిదాకా శాసనసభ్యులు [68]	ఇతర పార్టీలు [10]	స్వతంత్రులు [238]	మొత్తం (పార్టీలు)
పార్లమెంటు:	30	2	—	—	1	—	—	—	3	6
రాష్ట్ర అసెంబ్లీ:		...	—	—	...	—	—	—	—	—
1. శ్రీకాకుళం	15	...	—	—	...	1	—	—	—	1
2 విశాఖపట్టణం	14	...	1	5	2	2	—	—	1	11
3 తూ.గోదావరి	16	4	3	1	4	—	1	—	—	13
4. ప. గోదావరి	12	...	—	—	...	—	—	—	—	—
5. కృష్ణా	12	...	—	—	...	—	—	—	—	—
6 గుంటూరు	18	2	3	—	5	—	—	—	2	12
7. నెల్లూరు	13	3	2	—	3	—	—	—	3	11
8 చిత్తూరు	12	...	—	1	...	—	—	—	—	1
9. కడప	8	...	—	—	...	—	—	—	—	—
10. కర్నూలు	8	...	—	—	...	—	—	—	—	—
11 బళ్లారి	8	4	—	—	...	—	—	—	3	7
12 అనంతపురం	9	1	1	—	1	—	—	—	—	3
13. మద్రాసు	8	...	—	—	1	—	—	—	—	1
మొత్తం సీట్లు: (అసెంబ్లీ)	153	14	10	7	16	3	1		9	60

ఎన్నికల రోజువారీ ఫలితాలు

	కాంగ్రెసు	సోషలిస్టు	ప్రజాపార్టీ	జనసంఘం	యూనైటెడ్ స్వతంత్రులు	కమ్యూనిస్టు	షెడ్యూల్డు కాస్ట్ ఫ్రంటు	కృషికర్ లోక్	షెడ్యూల్డ్ కాస్ట్ ఫెడరేషన్	సనాతనధర్మ	ఇతర పార్టీలు	స్వతంత్రులు
పార్లమెంటు												
ప్రజాప్రతినిధులసభ	48	...	3	...	5	1	1	...	...	7	3	68
రాష్ట్ర అసెంబ్లీలు												
మద్రాసు 375	63	4	14	...	...	23	...	7	2	25	18	156
హైద్రాబాద్ 175	56	9	...	...	...	—	30	...	4	9	8	116
మైసూరు 99	3	...	...	...	...	—	...	...	...	...	...	3
ఒరిస్సా 140	22	3	...	...	...	2	...	...	...	8	12	47
మధ్యప్రదేశ్ 232	103	1	3	...	...	—	...	...	...	14	2	123
ఉత్తరప్రదేశ్ 430	...	...	...	...	...	—	...	...	...	...	...	...
వింధ్యప్రదేశ్ 60	...	...	...	...	...	—	...	...	...	...	1	1
హిమాచల్ 36	24	...	3	...	...	—	...	...	1	8	...	36
బొంబాయి 315	155	4	...	...	...	1	...	...	1	9	10	180
బీహారు 330	3	...	...	...	...	—	...	...	...	...	1	4
అస్సాం 108	8	...	...	...	...	—	...	...	...	1	1	10
ప. బెంగాల్ 238	1	...	...	...	...	—	...	...	...	...	...	1
కూర్గు 24	...	...	...	...	...	—	...	...	...	...	...	...
ఢిల్లీ 48	1	...	...	1	...	—	...	...	...	...	...	2
మధ్యభారత్ 99	3	...	...	...	...	—	...	...	...	...	...	3
వింధ్యూ 60	2	...	1	...	...	—	...	...	...	...	2	5
పంజాబ్ 126	1	...	...	...	...	—	...	...	...	...	...	1
రాజస్థాన్ 160	7	...	...	...	...	—	...	...	...	...	...	7
సౌరాష్ట్ర 60	3	2	...	...	...	—	...	...	...	...	...	5
తిరువాన్కూర్-కొచిన్ 108	44	12	...	...	30	—	...	...	...	11	11	108
భోపాల్ 30	1	...	...	...	...	—	...	...	...	...	...	1
మొత్తం	548	35	24	1	35	27	31	7	8	92	69	877

అడియూరు, పైదాపేట బూతులలో పలవారు, ఇతర క్రింది తరగతులవారి ఓట్లు స్వతంత్ర అభ్యర్థి ఆదినూలం గారికి పడ్డట్టు చెబుతున్నారు. కేంద్ర ఉపమంత్రి కె. సంతానంగారు పైదాపేటలో ఒక ఎన్నిక బూతును తనిఖీ చేశారు. మంత్రి భక్తవత్సలంగారు హార్బరులోని కొన్ని కేంద్రాలను చూశారు.

ఒక ముసలి ఓటర్ను చూసి ఎవరికి నీ వోటు అని అడిగగా అది నీరు అడగరాదు. నేను చెప్పలేను" అన్నాడు. మరొక ముసలాయన "గుడిసె పెట్టెలోనే నా వోటు అన్నా" అని సమాధానం ఇచ్చాడు.

పడిన వోట్లలో చాలాభాగం పది దంబల లోపలనే పడిపోయినాయి. మధ్యాహ్నం పోలింగు మందకొడిగా సాగింది.

తిరువలిక్కేణిలో ఎస్. జి. ఓలు ఎక్కువగా సోషలిస్టు అభ్యర్థి కె. జగదీశ అయ్యరుగారికి వోట్లు వేశారని తెలుస్తుంది. పార్లమెంటుకు కాంగ్రెస్ అభ్యర్థి టి. టి. కృష్ణమాచారి సోషలిస్టుఅభ్యర్థి టి. ఎస్. రామాను జంగారలు అక్కడక్కడ ఓటింగు కేంద్రాలను చూచారు.

పెయ్యిదీ పాలస్థానానికి పోటీ చేస్తున్న కాంగ్రెసు అభ్యర్థి కత్తె వెంకటస్వామినాయుడు, స్వతంత్రఅభ్యర్థి కె. శివమణ్ముగం పిళ్ళగారలు సేతుపట్టు, నుంగంబాకం మున్నగు ప్రదేశాల్లో ఓటింగుకేంద్రాలనుదర్శించారు.

ప్రతిచోటనుక్కనుపండుగ చేసుకోవడానికి బయలుదేరినట్లు పిల్లలతో సహా తల్లులు తెల్లదుస్తులుధరించి పోలింగుబూతులకువచ్చి శ్రద్ధాసక్తులతో ఓటు చేయడం చూడి ముచ్చటైంది. చాలా చోట్ల సాయంత్రం అయిదు గంటలకే ప్రశాంతంగా పోలింగు పూర్తిఅయింది.

ఇండోనేషియన్ పర్యవేక్షకులు నిన్నను అనేక పోలింగు కేంద్రాలను దర్శించారు. బ్రాడ్వేలో జరుగుతున్న ఓట్ల లెక్కింపునుగూడా చూశారు.

తహతహతో పోయి వెలవెలగా రాక

హైద్రాబాదులో ఒక ఆడ వోటరు ఆశాభంగం

హైదరాబాదు, జనవరి 15: మలక పేట నియోజకవర్గంలో వోటు చేయడానికి ఎంతో తహతహతో బురఖా వేసుకొని వెళ్లిన ఒక బూబమ్మ ఇవాళ సాయంత్రం ఆశోపహతురాలై ముఖం వేలవేసుకొని యింటికి తిరిగి రావలసిన గతి యేర్పడింది.

ఆయమ్మ ఇంకా తెలబాలేదు పొద్దు ఉందనంగానే సైకిలు రిక్షాలో బయలు దేరిందిగాని, తాను వోటు చేయవలసిన పోలింగుబూతు ఎక్కడున్నదో సరిగా కనిపెట్టలేక అక్కడికీ యిక్కడికీ తిరగడంతో పొద్దు వాటారి పోయింది. చివరికెల్లాగో తంటాలు పడి, ఆ బూతు ఉనికి తెలుసుకొని అక్కడికి ఉరుకులమీద వెళ్లింది. కాని, ఆ బూతు చెంతకు ఆవిడ చేరుకొన్నదో లేదో, గేటు కాపలా పోలీసు అప్పుడే గేటు బిడాయించి కూర్చొన్నాడు. ఏమంటే, టైమైపోయింది పొమ్మన్నాడు. ఒక్క నిమిషంలో అవిడ ఆశాభంగం పాలై పోయింది.

అయినా, మనసు ఊండెట్టలేక, ఆ దారిన పోతూవుండిన ఒక అయ్యను పిలిచి "నా వోటు వేయడానికి నేను మళ్ళీ ఎప్పుడు రావచ్చు?" అని అడిగింది. "హాయ్ కౌశంగా నురి అయిదేండ్లకు మహారాజుగా రావచ్చు" నని ఆయన అనేటప్పటికి, పాపం, ఆశాభంగంతో, ఆ మనిషి నిలువునా కూలి పోయింది.

విజయవాడ

ఆంధ్రగాన సభవారు క్రితం వారం ఏర్పాటుచేసిన సభలో శ్రీమతి బి. కనకదుర్గ పాటకచ్చేరి చేశారు. శ్రీమతి కనకదుర్గ వీణ, శ్రీమతి మహాజేవరత్నమాల మృదంగం వాయించారు. శ్రీమతి శీలావాయక్ అధ్యక్షతన వహించి పాటకచ్చేరీలు చేయటం ద్వారా ప్రజల్లో సంగీతాభిరుచి పెరుగుతుందని విద్వాంసులను గౌరవించటం కళకు ప్రోత్సాహమివ్వటమవుతుందని అన్నారు. సభను నిర్వహించిన శ్రీ సి. నరసింహంకు, పాటకచేరీ చేసినవారికి రజతపాత్రాలను బహుమతి చేశారు. శ్రీ సుబ్బంపేట రాఘవాచారి సభికులకు స్వాగతమిచ్చారు. శ్రీ అచ్యుతన్న వందారపరావువందనాలు సమర్పించారు.

మోటారు ప్రమాదం

5 గురు ప్రిసైడింగ్ ఆఫీసర్లు, ఒక ముసలవ్వ, ఒక బాలిక మరణం

హైదరాబాదు, జనవరి 15: నిన్న టిదినం ఉస్మానాబాదు జిల్లాలో ఎదురెదురుగా ప్రయాణం చేస్తూ వచ్చిన రెండు మోటారు కార్లు ఢీ కొట్టుకొని కూలిపడిపోవడం మూలంగా 5 గురు ప్రిసైడింగ్ ఆఫీసర్లు, ఒక ముసలవ్వ ఒక కాంగ్రెసు వాలంటీరు బాలికా హతులైపోయినారు.

దారికడ్డంగా దాటుకొని వస్తూవుండిన ఒక ముసలవ్వను కాపాడడానికి ఇద్దరు డ్రైవర్లు చాలా ప్రయత్నించారట గాని వారి ప్రయత్నం ఫలించలేదు. ఆముసలి మనిషి ఆరెంకు కార్ల నడుమనుపడి ఉన్న పాళానతిక్షణ చనిపోయింది. కారు ఒకటికొకటి మోదుకోవడంలో ఒక దానిలో ఉండిన 5 గురు ప్రిసైడింగ్ ఆఫీసర్లు, రెండవదానిలోవుండిన ఒక బాలికా కూడా చనిపోయారు. ఉస్మానాబాదు ప్రజాసభ నియోజకవర్గానికి కాంగ్రెసు అభ్యర్థియైన ఆర్. యస్. దివాకర్ రావు పేంద్రరావుగారు దైవికంగా ప్రమాదం నుంచి తప్పించుకొని బైటపడినారు.

భారతదేశానికి రష్యా యంత్ర సామగ్రి

సోవియట్ రాయబారి వివరణ

బొంబాయి, జనవరి 14: భారతదేశానికి పారిశ్రామిక పరికరాలు సరఫరాచేసి సూపాయల్లో గాని, సులభంగా లభ్యమయ్యే మరికొలామణి నాణాల్లో గాని చెల్లు పుచ్చుకోడానికి రష్యా సిద్ధంగావున్నదని భారతదేశము నందలి రష్యా రాయబారి కోవిలోనేడు ఇక్కడి పత్రికా ప్రతినిధులసభలో ప్రసంగిస్తూ ప్రకటించారు.

రష్యా భారతదేశాలమధ్య ఆర్థిక సంబంధాలను పెంపొందించే అవకాశం మెండుగా వున్నదని చెప్పుతూ కోవిలో ఇలా అన్నారు: "మీకు యేది కావలసివస్తే అది మీరు మా వద్దనుండి కొనుక్కోవచ్చును. మాకు కావలసినదాన్ని మీవద్దనుండి కొనడమేము సిద్ధంగా వున్నాము. రష్యా పారిశ్రామికంగా చాలా అభివృద్ధిఅయింది. ఈ విషయమున ఇతరదేశాలకంటె రష్యా చాలా ముందుకువెళ్లింది. 5 ఏండ్ల లో, పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి మేము అవలంబిస్తున్న పద్ధతులతో ఏ దేశమూ పోటీ చేయజాలదు. పునర్నిర్మాణ కార్యక్రమంపై మేము దృష్టి కేంద్రీకరిస్తున్నాము. కనుక యుద్ధం రావాలని మేము కోరడంలేదని స్పష్టమవుతున్నది. మేము అభివృద్ధి పొందాలంటే ప్రపంచ శాంతిభద్రతలు అత్యావశ్యకము. రష్యా భారతదేశాలమధ్య సఖ్యభావం యేర్పడి వున్నందుకు మేము సంతోషిస్తున్నాము. ఈ సఖ్యభావము పెంపొందుతుందని ఆశిస్తున్నాము. రష్యా భారతదేశాల మధ్య సైద్ధాంతిక బంధాలు యేర్పడివున్నాయి. భారతప్రజలు రష్యావచ్చి అక్కడ జరిగిన అభివృద్ధిని స్వయంగా చూడాలని కోరుతున్నారు.

రష్యను ప్రభుత్వ ఆర్థికాభివృద్ధి కార్యక్రమాన్ని గూర్చి, మనుష్యుల కొరతను తీర్చడానికి యంత్రాల స్థాపనగూర్చి, రష్యాలో నిరుద్యోగరాహిత్యాన్ని గూర్చి కోవిలో వివరించారు. రష్యాలో పారస్వత్వాలు లేకుండా చేశారనే ఆరోపణను కోవిలో ఖండించారు. కొరియాలో యెంతశీఘ్రంగా శాంతి యేర్పడితే అంత మంచిదని రష్యా నమ్ముతున్నదని. పరిష్కారానికి ఉత్తరకొరియా అడ్డుతగలడం లేదని ఆయన అన్నారు.

భారతదేశానికి అమెరికా సహాయం

తక్షణం జరగాలని ఛస్టర్ బౌల్సు

హెచ్చరిక

న్యూయార్కు, జనవరి 13: భారతదేశానికి ఆర్థిక సహాయం అత్యావసరమని ఢిల్లీలో అమెరికన్ రాయబారి అయిన ఛస్టర్ బౌల్సు నేడు యిక్కడి చెప్పారు.

ప్రెసిడెంటు ట్రూమెన్‌తోను, వైదేశిక శాఖవారితోను సంభాషించడానికి వెళ్లదు బౌల్సు నేడు అమెరికాకు తిరిగి వచ్చారు. లండనునుండి విమానంలో వచ్చి వెంటనే ఆయన వాషింగ్టనుకు బయలుదేరి వెళ్ళారు. రాబోవువారం ప్రెసిడెంట్ ట్రూమెన్ను దర్శిస్తానని ఆయన అన్నారు. అమెరికాలో ఆయన 10 రోజులుండదలుస్తున్నారు.

భారతదేశంలో కమ్యూనిజమ్ వ్యాప్తిని అరికట్టడానికి ఈ క్రింది మూడు పనులు చేయడం అవసరమని ప్రశ్నలకు సమాధానమిస్తూ బౌల్సు అన్నారు: (1) అమెరికానుగూర్చి, అమెరికా ఏ సిద్ధాంతాలకు కట్టుబడివున్నదో ఆసిద్ధాంతాలను గూర్చి భారతప్రజలకు ఇంకా యెక్కువ బాగా తెలుపడం అవసరము (2) భారతదేశానికి కొంత ద్రవ్యసహాయం అత్యావసరమని నేను విశ్వసిస్తున్నాను. భారతదేశానికి స్వాతంత్ర్యం లభించి 4½ సంవత్సరాలైంది. ఈ 4½ సంవత్సరాలలో భారతదేశం మహత్తరమైన కార్యాలు సాధించింది. ఇతరుల సహాయం లేకుండా స్వయంకృషితో ఈ మహత్కార్యాలు భారతదేశం సాధించింది. ఇప్పటికి వచ్చే వాలుగేండ్లు చాలా విషమమైనవిగా వుంటవి. చైనాలో మనం ఖర్చు పెట్టినంతద్రవ్యం భారతదేశంలో ఖర్చు పెట్టితే జయంచేయగలిగే అవకాశం బాగా వున్నది. 1948 సం॥ములో మనం చైనాలో వినియోగించినద్రవ్యం చాలా స్వల్పమనీ, చాలా అలస్యంగా మనం అక్కడ దాన్ని వినియోగించామని తరువాత అన్నారు. (3) మూడవది భారతీయులే తమ్మెకూర్కొనే సమస్యలను అనంచల ధైర్యస్థయిర్యాలతో యెదుర్కొని తమ జీవితి ప్రమాణాన్ని హెచ్చించుకోవాలి.

హీరాకుడ్ ప్రాజెక్టు

కటక్, జనవరి 16: హీరాకుడ్ ప్రాజెక్టు నిర్మాణంలో ఈమధ్య ప్రకటించిన మార్పులను దృష్టిలోవుంచుకొని ఖర్చు ఎంతఅయ్యేది పరిశీలించవలసిందిగా భారతప్రభుత్వంవారు నిపుణుల సంఘాన్ని ఒక దాన్ని నియమించినట్లు తెలుస్తున్నది. వీరు ఈ పరిశీలన ముగిసిన అనంతరం తమ రిపోర్టును కేంద్ర సమాజ సంపదలశాఖవారికి సమర్పిస్తారు.

ఈ కమిటీలో శ్రీ ఎస్. సి. మజుందారు (పశ్చిమ బెంగాలు ప్రభుత్వం ఇంజనీరు) శ్రీ ఎం. వి. దంపేకర్ (బొంబాయి చీఫ్ ఇంజనీరు) శ్రీ టి. జే. మీర్ చందాని (బొంబాయి ఎలక్ట్రికల్ చీఫ్ ఇంజనీరు) ప్రభృతులు సభ్యులుగా వున్నారు.

యుద్ధంతో నిమిత్తం లేకుండా వివిధ సమస్యల పరిష్కారం

అచిసన్ అభిభాషణ

వాషింగ్టన్, జనవరి 15: యుద్ధం, నెట్టే శాంతి, ఈ రెంటికి మధ్యేమార్గాన్ని అమెరికా అనుసరించడం తగునని అమెరికా విదేశాంగమంత్రి డీన్ అచిసన్ కాంగ్రెసు తాలూకు విదేశ వ్యవహారాల సంఘం ముందు చెప్పి వున్నట్లు ఆకమిటీ అధ్యక్షుడు టామ్ కానల్లీ చెప్పారు.

ఇట్టి మధ్యేమార్గాన్ని అనుసరించడానికి అనువైన పరిస్థితులను, వ్యవస్థలను నిర్మించి, తద్వారా, యుద్ధంతో నిమిత్తం లేకుండా అన్ని తగాదాలను పరిష్కరించుకోగల నిర్ణీతను కల్పించుకోవడం ఉచితమని భావిస్తూ ఆయన ఈ కమిటీ ముందు ప్రకటించారు.

అమెరికా ముఖ్యంగా యిట్టి మధ్యేమార్గాన్ని అనుసరించాలని అచిసన్ ఆశయంగా కన్పిస్తున్నది. సుస్థిరశాంతి ఏర్పడగలందులకు ప్రజాస్వామ్య మార్గాలు సంరక్షించబడేందుకు ఇట్టి మార్గాంతరం వుంటుందని కూడా ఆయన అన్నట్లు తెలుస్తున్నది.

అచిసన్ తన ఈ ఉపన్యాసాన్ని ముగిసి స్వతంత్రరాజ్యాలస్థితి నిగట్టి కన్నా ఈయేడు బాగున్నదని చెప్పినట్లున్నా, అయినా కొన్నికొన్ని రంగాల్లో ఇబ్బందులు తొలగినట్లున్నా, ముందుముందు పరిస్థితులు విషమించగల సూచకాశం వుంది కాబట్టి, అప్రమత్తులై అంతా వుండవలసిన అవసరం వున్నట్లున్నా హెచ్చరించినట్లు రిచ్చర్డ్సు తెలియజెప్పారు.

క్రీడా రంగం

మద్రాసు టెస్టు ఇండియాజట్టు పేర్లు

కాన్పూరు, జనవరి 16: ఇంగ్లండుకు ఇండియాకు మద్రాసులో ఫిబ్రవరి 6 నుండి జరిగే క్రికెటు చివరి టెస్టుసందు ఇండియా తరపున యీ కింది వారు ఆడవలెనని ప్రకటన చేయబడింది. విజయహజారే (కెప్టెన్) లాలా అమర్‌నాథ్, ఎన్. ముష్తక్ ఆలీ, వినూ మన్కడ్, హేమూ అధికారి, దత్తూ ఫడ్కార్, పి. సేన్ (వికెట్ కీపర్) సులాం అహమ్మద్, సి. డి గోపీనాథ్ పంకజ్ రాయ్, ఆర్. వి. దివేచా 12వ వాడు. పాలీ ఉమ్రిగర్, రిజ్వన్. పి. జి. జోషి, ఎస్. జి. సింధే.

ఇంటర్ స్కూల్స్ క్రికెటు టూర్నమెంటు

మదరాసు, జనవరి 16: ఆలిండియా ఇంటర్ స్కూల్స్ క్రికెటు టూర్నమెంటు దక్షిణ ప్రాంతపైనలు నందు హైదరాబాదు జట్టు మదరాసు జట్టును మొదటి ఇన్నింగ్సు ఆధిక్యంవల్ల ఓడించింది. హైదరాబాదు మొదటి ఇన్నింగ్సులో 205 పరుగులు చేసింది. హైదరాబాదు మొదటి ఇన్నింగ్సులో 9 వికెట్ల నష్టానికి 290 పరుగులు చేసి డిక్లేర్ చేసింది. మొదటి ఇన్నింగ్సు ఆధిక్యంవల్ల హైదరాబాదు గెలుపొందింది.

చెల్లాటు మునిసిపాలిటీ
ప్రకటన

ముసిసిత్ మార్కెట్లు, గంజి భాగాలు, బంగ్లాలు, బస్సు పాండ్లు, స్థాండ్లలో అంగిట్టు, హోటళ్లు వగైరాలు వుమ్మివేయుట 1952-53 సం॥ మువకు దుసుము వసూలు చేయు హక్కు తే 28-1-52 (సోమవారం) ఉదయం 9 గంటల నుండి చెల్లాటు మునిసిపల్ ఆఫీసు వద్ద శ్రీ కమిషనరు వారిచే బహిరంగముగా ఏలము వేయబడును. వివరములు మునిసిపల్ ఆఫీసు వద్ద కనుగొనవచ్చును.

(సం) డి. విశ్వనాథ రెడ్డి,
కమిషనరు.

నోటీసు

బళ్లారి జిల్లా కోర్టు
ఐ. పి. నెం. 1/51

బళ్లారిజిల్లా శిరుగుప్ప రోడ్డున సుంకు శ్రీరాము అయిల్ మిల్లుకు చెరిన రోలరీ, ఆయిల్ ఇంజను మొదలగు సామానులు అమ్మకము చేయబడును. తిరుపరిసామానులను కొనగోరువారు ఈ క్రింది పేర్కొన్నవారి వద్దనుండి యావత్తు విషయములను తెలిసికొనవచ్చును.

(సం) యం రామరావు,
అఫిషియల్ రిసీవరు, బళ్లారి.

అమ్మకము

రెడ్డిస్టాకు దొరకును "క్లిప్లేనెన్"
8 హెచ్. పి. షెనిస్ తయారు హారిజంటల్ క్రూడాయిల్ యింజన్ రు 2,500/-లు "హాలెట్" 8 హెచ్. పి. అమెరికన్ తయారు, ఐరన్ గర్ ఫ్రేంమీద వాంట్ చేసిన 4"×3" పంపు "గార్డనర్ డెవ్వర్" కు కప్లు చేసినది రు 2,950/-లు "ఫార్మర్" 5-10 హెచ్. పి. జర్మన్ తయారు రు 1,850/-లు ఇతర చిన్న పంపింగు పెట్లుకూడా దొరకును. వివరములకు ట్రాన్సు-ఓషనిక్ లిమిటెడ్, హెడ్డాఫీసు: 1/163 మాంట్ రోడ్డు, మద్రాసు 2, బ్రాంచి: 17 అంగప్ప నాయకన్ వీధి, మద్రాసు 1.

రు 100 బహుమానం
(గవర్నమెంటు రిజిస్టర్డు)
తెల్ల వెంట్రుకలను అంతమొందించండి. రంగులు వాడకండి. మా ఆయుర్వేద సువాసన "Kesh Ranjan Oil" 60 ఏళ్లదాకా నల్లగా ఉంచును. ఇది మీ దృష్టిని వృద్ధిపరచి తలనొప్పిని కుదుర్చుతుంది. కొన్ని వెంట్రుకలు తెల్లబడితే రు. 2-8-0 లో 1 సీసా (3 ఒకసారి రు. 6) కొనండి. హెచ్చు తెల్లబడితే 3-8-0 పెట్టె (3 ఒకసారి రు. 9) కొనండి తలంతా తెల్లబడితే రు. 5 లది (3 ఒకసారి రు. 12) కొనండి. ఇది అబద్ధమని రుజువుచేసినవారికి రు. 100 బహుమానం. పూర్ణ విశ్వాసానికి అణ్ణువర్ స్టాంపు పంపి గ్యారంటీ తీసుకొనండి.
HIMKANT & LABORATORIES,
No. 2 P. O. Naini, Allahabad.



వినియోగదారు తమ ఆదునిక మైన స్ట్రీంబైన రైటువంద్రకు గర్వపడుతున్నారు. వాటి అమోఘమైనదేనికి, అందమైన ఆకారానికి ఎంతో గర్విస్తున్నారు.

మా వాచీల పనితనానికి, ఆకారానికి అవిరంగానే మేమూ గర్వపడుతున్నాము. మీ వెస్టెండ్ వాచీకి మీరెంత అరిదు చెల్లించినప్పటికీ దానిని ఉత్తమమైన పనితనము, గడి చూరముల తయారిలో చిరకాలాను భవము, నమ్మకమైన పెట్టబడిగా చే

డీసెల్ ఇంజన్ల అమ్మకం

ఎం. డబ్లియు. ఎం. (జర్మన్ తయారి) 6 నుండి 10 హెచ్.పి. వరకు. స్కోడా 10/15 హెచ్.పి., 20/30 హెచ్.పి., 40/60 హెచ్.పి. లోరెంజ్ హారిజాంటల్ యింజన్లు 7 హెచ్.పి. (జెకోస్లావేకియన్ తయారి) యాన్మార్, 4, 6, 8, 10 హెచ్.పి. (జపాన్ తయారి) వివరములకు: రాలిస్ ఇండియా లిమిటెడ్, 820, లింగి చెట్టివీధి, మదరాసు 1.

కావలెను

ఎగా "క్రొత్త అమెరికన్ స్టా" లకు రు. 350/-లు రు. 500/-ల జేతెంమీద కమిషన్ ఏజంట్లు, డిస్ట్రిక్టు అర్గనైజర్లు, మూపరిటెండెంట్లు కావలెను. కోరినవారికి పవిత్రమైన శేట బాగు మూతన సంవత్సరపు కేలండరుతో ఉచితంగా పంపబడును. Bluebird & Company, Charkhe walan, Delhi-AM.

టెక్స్టయిల్ స్టోరులు

చేనేత పరికరములు

(ఇంగ్లీష్, జపాన్)

రీడ్సు, హీడ్సు, వైర్ హీడ్సు, నాడెలు వగైరాలు

స్టాకిస్టులు:

అండస్ట్రియల్ ట్రేడింగ్ ఏజన్సీ 36 టామరిండ్ లేన్, ఫోర్టు బొంబాయి 1.

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

హెడ్డాఫీసు: మద్రాసు

లోకల్ ఆఫీసులు

ఎస్ప్లనేడ్, సౌకార్పేట, ఎగ్మూరు, ట్రిప్లికేన్, మౌంట్ రోడ్డు, రాయపేట, మైలాపూరు, త్యాగరాయనగర్, పరశువాకం, రాయపురం.

మద్రాసు రాష్ట్రంలోని అన్ని ముఖ్య ప్రదేశములందును, బొంబాయిలోను, బ్రాంచీలు, సబ్ ఆఫీసులుకలవు.

మూలధనము

పెయిడ్ అప్ రు. 72,00,000
రిజర్వు రు. 53,00,000
మొత్తం రు. 62,00,000

అన్ని విధములైన బ్యాంకింగ్ వ్యవహారాలు చేయబడును.

ఎస్ గోపాల అయ్యర్, సెక్రటరి.

శుభవార్త అర్థరు నిచ్చి నేడే తెప్పించుకొని లాభము పొందండి.

రేడియో సెట్లులో నడచు రేడియో

కేవలము 25-0-0 లోనే

*ఉత్తుత్తుకుడుకువార్తలు *మంచిమంచిచవాటలు పద్యములు *మనోహరకథలు విని ఆనంద మొందవలెననన్న నేడే ఆర్డరునిచ్చి తెప్పించుకొని ఆనంద మొందండి. సెట్టిబాగ్ ఇంకను కావలసినవస్తువులు వెంటనే ఉచితముగా ఇవ్వబడును. వెల-పావర్ పుల్ సెట్ (1నం) 30-0-0 సాధారణమైనది (2నం) 25-0-0 సూచనః తమఅడ్రసు ఇంగ్లీష్‌లో నైన హిందీలోనైన స్పష్టముగా వ్రాయండి.

VIGYAN KENDRA. (A.P.M.)
JULLUNDUR CITY. (E. P)



క్రొత్త సంవత్సరం తగ్గింపు!



న్యూస్ రిస్టువాచి వెంటర్ వెకండ్ గల డయల్ రేడియం 5 సంవత్సరాల గ్యారంటి రు 20/-లు మాత్రం

రైల్వే రెగ్యులేటర్ పాకెట్ వాచి రేడియం డయల్ 5 సంవత్సరాల గ్యారంటి రు 15/-లు మాత్రం

FREE INDIA WATCH Co.,
Post Bag No. 6724, Calcutta-7.

గనోక్వెస్ట్
అన్నిస్థలములకు గంటలలోగుణము
ఈశ్వరఫార్మసీ రాజమండ్రి

Edited Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7. Thambu Chetty Street, Madras.

దక్షిణాఫ్రికా ప్రభుత్వ జాతి విచక్షణ విధానం

సమితిలో రివరెండు మైఖేల్ స్కాట్ హెచ్చరిక

పారిస్, జనవరి 16: మలాన్ ప్రభుత్వం అనుసరిస్తున్న జాతి విచక్షణవిధానం ఫలితంగా దక్షిణాఫ్రికాలో మహా ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడనున్నదని రివరెండ్ మైఖేల్ స్కాట్ ఈ నెలజన సమితి ధర్మకర్తృత్వసంఘంలో ప్రసంగిస్తూ హెచ్చరించారు.

ఈ ఏడాది జనవరి ఆరెంజ్ ఫ్రీ రాష్ట్రంలో ధర్మకర్తృత్వ సంఘంలో మూడవపర్యాయం హాజరైన సందర్భంలో ఆయన పైవిధంగా హెచ్చరించారు. హెర్టిలోజాయం తిరుపుపోరాటం సాగిస్తున్న రివరెండ్ మైఖేల్ స్కాట్ తిరిగి దక్షిణాఫ్రికాలో ప్రవేశించకూడదని దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఇటీవల నిషేధించినది. ఆయన ఇంకా ఇలా చెప్పారు:-"మానవత్వంకూడా విస్మరించి దక్షిణాఫ్రికా ప్రభుత్వం చేసిన నిరంకుశమైన చట్టాలవల్ల నైరృతి ఆఫ్రికాలోని ఆఫ్రికన్ జాతులవారు దుస్సహమైన కష్టనష్టాలకు గురి అవుతున్నారు. ఆ పరిస్థితులను గురించి ఆ జాతులవారు పంపిన వార్తలు నిరాశాజనకంగా ఉన్నవి. మలాన్ జాతివిచక్షణ విధానం ప్రతిఘటించడానికి గాను సత్యాగ్రహోద్యమం ప్రారంభించడానికి అక్కడి రంగు జాతుల వారందరు సన్నాహాలు చేస్తున్నారు."

రేడియో

జనవరి 19 శనివారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వరకు 7-30 మద్రాసు (ఎ) వరకు 8 ఆంగ్లమునవా॥ మం॥ 1 మద్రాసు (బి) వరకు 1-30 మద్రాసు (ఎ) వరకు 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 4 సమితివాణి.

సా॥ 5-30 నందుల శ్రీరామమూర్తి 6-10 సాంకేతికతకనలు వాతావరణము 6-20 ఉత్తర మళయాళీవారి శోకం ఉత్తరాలకి జవాబులు 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 వద రచయిత పారంపాటి (వనంగం రాళ్లపల్లి ఆనందకృష్ణకర్మ 7-45 (ఎ) వరకు 9-30 ఎఫ్. సి. వసంతకోకిల (రి) 9-45 నియ విద్యాంసులు 10 శాస్త్రీయసంగీతం (రి) 1-30 ముగింపు

హైదరాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 తెలుగు హిందీలో నేటి కార్యక్రమ వసీక 7-20 శాస్త్రీయ సంగీతం (రి) 7 50 పుణ్యకి 8 ఆంగ్లమున వా॥ 8-15 తరువాత్ హాస్యేర 8-30 మంజూర్ అహమ్మద్ ఖాన్ 8-45 మాధవరావ్.

మం॥ 1 దాదీ (రి) 1-10 కదంబం (రి) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 సంగీతమద (రి) 1-50 తెలుగున వా॥

సా॥ 5-30 కిన్నరమున కార్యక్రమం 6 ఆంగ్లమున వా॥ 6 10 స్థానిక ప్రకటనలు 6-20 పుణ్యకి 6-35 దర్శరాత్ 6-45 గ్రామసీమ 8-15 ఉర్దూ వసంగం 8-30 శాస్త్రీయ సంగీతం 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9-30 తరువాత్ హాస్యేర 9-45 కిన్ 10 మంజూర్ అహమ్మద్ ఖాన్ 10-15 ముగింపు.

మదరాసు ధరలు

మదరాసు, జనవరి 17,

బంగారం-వెండి నేటిమధ్యాహ్నం 1 గంటకు నవరకు 1-కి ఎడ్వర్డులొమ్మ పేర్చుటాక్సులోనహా రు 75.14.0 పెట్లాంగారు రుం 106.10.0 మూన బంగారు 104.12.0 పీనువెండి రుం 100-కి (రెడి) 194 0-0 వెండి రుం 1-కి 1.15.6

వేరుశెనగ (531 పౌ 1-కి ఎక్సుకోసు గిడ్డంగులు పెపిన పేర్చుటాక్సులో నహా)

క్రొత్తవరుకు రు. 177 0.0

కదిరి పాతవరకు రు. 180.0.0

పిడుకనగనూని ఎక్సుపెల్లర్ బిలో 3% (500 పౌ.) రెం రు. 355.0.0

జనవరి .. 355 356

ఫిబ్రవరి .. 362-363

పెంకాయ నూనె (37½ పౌనుల గల టిన్) కొలంబో నరకు రు. 35-12.9

ఆముదం

500 పౌనుల గల బాదిన ఒకటికి తిరువర్తూర్" రు 415 0 0

"వరసారావు పీప" స్టాక్ లేదు.

వంచదార

నెల్లూరుప్రాంతం .. 89.0.4

"బోబ్బిలి" (2 అందరు) రు. 91 0.2

లోహ్ 97.13 7

బొంబాయి వెండిబంగారు మార్కెట్

బొంబాయి, జనవరి 17: నేటి మధ్యాహ్నం 2-0గం.కు బొంబాయి వెండి బంగారు మార్కెటు ధరలు: వెండి (100 తు) రు 192-1-0, బంగారం రు 1 కి రు 105-4-0, పౌండ్ 1 కి రు 74-12-0.

కాంగ్రెసుకే ఓటు చేయండి

అగ్నికుల క్షత్రియులకు విజ్ఞప్తి

మచిలీపట్టణం, జనవరి 12: బందరులోని సుప్రసిద్ధ అగ్నికుల క్షత్రియ పటుంబీకులు శ్రీ॥ శ్రీ॥ రావు సాహెబు ప్రసంగి వెంకటరంగయ్యగారి కుమార్తు శ్రీ తాతియ్యఆచే సోమేశ్వరరావు గారు స్వకులస్తులకు ఈదినుక హెచ్చరిక చేయుచున్నారు.

"ప్రస్తుతము జగ్గుమన్న ఎన్నికలలో విశిష్టతలేని చాలా చిన్నపార్టీలు కాంగ్రెసుతో పోటీ చేస్తున్నాయి. వీరుచేసే ప్రచారము, చేసే ఎత్తులు చాలా ఆశ్చర్యకరముగా వున్నాయి. వీదలకు, వెనుకబడి అణగద్రొక్కబడిన వారికి కాంగ్రెసు అండగా యున్నది. గత నాల్గు పంచవర్షముల నుండి ఆనేక ప్రయోజనకరమగు పనులను చేసినది. యింకా చేయవలసినది చాలాయున్నది. ఈపనిని చేయుటకు, ప్రభుత్వమును నడుపుటకు కాంగ్రెసు పార్టీ ఒక్కటే సమర్థించగల సంస్థ. లోపాలున్నాయని చెప్పకొంటునప్పటికి, ప్రజలకు కావలసినది ఈసంస్థయే. జాతి, మతి భేదములు కాంగ్రెసుకు లేవు. అందువల్లనే నేను కాంగ్రెసులో చేరాను. ఈ ఎన్నికలలో పనిచేస్తున్నాను. కావున మీరందరు కాంగ్రెసు అభ్యర్థులకే ఓటు వేసి ఆసంస్థను బలపర్చవలని విజ్ఞప్తి చేయుచున్నాను."

తిరుపతిలో ఎన్నికల ప్రచారం

తిరుపతి, జనవరి 13: ఈ నియోజక వర్గంలో రాష్ట్రశాసనసభాస్థానానికి, ప్రజాసభ స్థానానికి పోలింగు 21 వ తేదీన జరుగుతుంది. ఈ లోగా వివిధ పార్టీల ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది.

కృషికార్ లోక్ పార్టీ నాయకుడు పి. తిమ్మారెడ్డిగారు నిన్న యిదట ఒక బహిరంగసభలో ఉపన్యసిస్తూ స్వాతంత్ర్యం వచ్చేటంతవరకూ, దేశానికి కాంగ్రెసు చేసిన సేవను శ్లాఘించారు. కాని స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కాంగ్రెసువారు అధికార వ్యామోహంలోపడి, ప్రజాసామాన్యానికి యెట్టిమేలూ చేయలేక పోతున్నారని, రాజకీయబాధితులు మనే పేరిట యెవరికి వారు పొలాలు సంపాదించుకొన్నారని, పర్మిట్లు, లైసెన్సులు మొదలగు దుర్వ్యాపారాలకు దిగారని, యీయన విమర్శించారు. మంత్రులు ప్రజాక్షేయస్సుకు విరుద్ధంగా పనిచేశారు. అయినా కేంద్రప్రభుత్వం గాని, కాంగ్రెసు హైకమాండుగాని ఎట్టిచర్యా తీసుకోవడానికి యిష్టపడలేదు. అని చెబుతూ, యీ సందర్భంలో, సింధు రాష్ట్రంలో గవర్నరుగాచే ప్రధాన మంత్రిని బర్తరఫ్ చేయించిన పాకిస్థాన్ ప్రభుత్వ చర్యను ప్రశంసించారు.

తిరుపతిలో నీటియెద్దడి విషయం ప్రస్తావిస్తూ, మద్రాసు మంత్రులలో ప్రతిఒక్కడూ తిరుమలకు వస్తూ పోతూనే ఉంటారు. వారు వచ్చిన ప్పుడల్లా యీ పట్టణంలో నీటి యిబ్బందిని గురించి ప్రజలు అర్థగాంటు పద్ధతిని నీటి సరఫరా అభివృద్ధిస్కీము మంజూరు చేయించవలెనని విజ్ఞాపనలు సమర్పిస్తూనే ఉన్నారు. అయినా యీ స్కీము యింకా అమలు జరుగనే లేదు. యాత్రా ద్వారతిదేశానికి పుణ్యక్షేత్రమైన యీ పట్టణ నీటిసరఫరా అభివృద్ధికేమంత్రుల వైఖరి యిలాఉంటే, యిక వేరే చెప్పనవసరం లేదు." అని తిమ్మారెడ్డిగారు అన్నారు.

ప్రజాసభకు యీ నియోజకవర్గం నుంచి కృషికార్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న పాకాల వంకటరత్నం నాయుడుగారి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ, ఓటర్లంతా నాయుడుగారికి ఓటివ్వాలని విజ్ఞప్తి చేశారు. వందనాలతో సభ ముగిసింది. పార్లమెంటు డిప్యూటి స్పీకర్ అనంతశయనం అయ్యంగారు, మైసూరు ప్రధాన న్యాయమూర్తి పేటప్పకు విషం పెట్టినట్లు యల్. యస్. రాజుపై వచ్చినకేసులో, రాజుతిరిపుచాలా పనిచేసినట్లు ఆరోపిస్తూ, ఒక కరపత్రం పంచిపెట్ట బడినది. ఈ కరపత్రంలోనిఉదంతం 11-12-51వ తేదీన "కరెంటు" పత్రికలోని వ్యాసానికి అనువాదం.

వేల్పనూరు పోలింగ్ బూత్‌పై ప్రజలదాడి.

పోలింగ్ మధ్యలోనే ఆపివేయబడింది

నందికొట్కూరు, జనవరి 16:— ఇక్కడికు 40 పైళ్ళ దూరంలో వున్న వేల్పనూరులో నేటి మధ్యాహ్నం పోలింగు జరుగుతూవుండగా ప్రజలుంపు ఒకటి పోలింగుబూతులోపలికిటికిండా ప్రవేశించి బల్లు ఇక్కడకుకుచ్చిన వారిలనుబట్టి తెలుస్తున్నది. అవతల స్త్రీలు ఓటు చేసే బూతులోపలికికూడా ఆడివాళ్ళజట్టు మరొకటి యిదేవిధంగా ప్రవేశించిందట. డ్యూటీలోవున్న పోలీసుసిబ్బంది తిక్కుకనుందిమాత్రమే ఉన్నందున ఈ మూకను అపుచేయలేక పోయారు. స్థానిక రిటర్నింగు ఆఫీసరు ఎం. ఫజల్లా షరీఫ్‌గారికి అందినవార్తలను బట్టి వేల్పనూరులో పోలింగు అంతితతో ఆపివేయబడినట్లు తెలుస్తున్నది. మిగిలిన వివరాలు ఇంకా తెలియరాలేదు.

'కాంగ్రెసువారిలో పొత్తులేదు'

ఆంధ్ర కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి ప్రకటన

విజయవాడ, జనవరి 12: మిశ్రమ మంత్రివర్గ నిర్మాణం విషయంలో కమ్యూనిస్టులకు కాంగ్రెసువారితో పొత్తు అసంభవం అని స్పష్టీకరిస్తూ భారత కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రకమిటీ కార్యదర్శి యం. చంద్రశేఖర రావు గారు యీ ప్రకటన చేస్తున్నారు.

భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి అజయ్ ఘోష్, 'అభ్యుదయ కాముకులం యేర్పాటు చేసే మిశ్రమ ప్రభుత్వాలలో కాంగ్రెసువారిని చేర్చుకోవడం జరుగుతుందని హైద్రాబాద్ పత్రికావిలేఖరులతో అన్నట్లు పత్రికలలో ప్రకటించబడినది. కామ్రేడ్ ఘోష్ అలా చెప్పి ఉండలేదని మాకు తెలిసింది. కాంగ్రెసువాదులతో కలిసి మిశ్రమ మంత్రివర్గాన్ని యేర్పరచడం ప్రజలకు పనికి రాదు యిప్పుడంలేదని, ఆంధ్రదేశమంతటా యీ ఎన్నికలలో సుస్పష్టమైంది.

అక్కడి తెలంగాణాలో నూ యిక్కడ ఆంధ్రలోనూ, చాలా మంది ప్రజలు కాంగ్రెసుకు వ్యతిరేకంగా ఓటు చేస్తున్నారు. దుర్భర దారిద్ర్యానికి కారణమైన, గత నాలుగేండ్ల దౌర్జన్య కాండకు కాంగ్రెసుపార్టీయే కారణమన్న సంగతి ఆంధ్రప్రజలు గుర్తించారు. అందువల్లనే అటు తెలంగాణాలోనూ, యిటు ఆంధ్రలోనూ, తెలుగుప్రజలు పెద్దమెజారిటితో కాంగ్రెసు అభ్యర్థులను ఓడిస్తున్నారు. ఈ సత్యాన్ని గుర్తిస్తే కాంగ్రెసు అభ్యర్థులను ఓడించి ఎన్నికైన ప్రజాస్వామ్య వాదులు, కాంగ్రెసువారిని కలుపుకుని మిశ్రమ మంత్రివర్గాన్ని నిర్మించాలని అనుకోవాలదు. ఎన్నికలలో సుస్పష్టమైన ఆంధ్ర ప్రజ అభీష్టానుసారం వ్యవహరించడం తమ తమ విధిఅని వారు భావిస్తారు. సత్వర ఆంధ్రరాష్ట్ర నిర్మాణము, విశాలాంధ్ర ప్రజల ఐక్యత, ఆంధ్రుల జాతీయాశయాలు.

ఆంధ్రదేశ సంపదను అభివృద్ధి చేయడం, నదులపై ఆనకట్టలు కట్టడం హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టులను నిర్మించడం, వ్యవసాయ పారిశ్రామికాభివృద్ధికి కృషి చేయడం, కరువు, నిరుద్యోగము మొదలగువాటిని నిర్మూలించి, సుఖంగా జీవనం గడుపుటకు తగిన పరిస్థితులను సృష్టించడం-యివి ఆంధ్రుల లక్ష్యాలు.

ఈ లక్ష్యాలను సాధించడానికి ఆంధ్ర కమ్యూనిస్టులు అభ్యుదయ కాముకులైనవారితో చేతులు కలుపుతారు. ఇంతకుమునుపే, కాంగ్రెసువారితో కలిసి మిశ్రమ ప్రభుత్వాన్ని స్థాపించడమన్న ప్రసక్తి లేదు,

గాంధీజీ వర్ధంతి కార్యక్రమం

బందరు, జనవరి 7: గతసంవత్సరం మాదిరిగానే యీ యేడుకూడా అన్ని చరఖాసంఘ కేంద్రాలలోనూ, వాటికి సంబంధించిన గ్రామీణ సంఘాలలోనూ జరుగవలసిన కార్యక్రమాన్ని గూర్చి అ. భా. చ. సం. ఆంధ్ర సంచాలక మండలి సంయోజకుడు అ. శ్రీనివాసులుగారు యిలా తెలుపుతున్నారు.

పారిశుద్ధ్యము, సామూహిక నూలు వడుకు (సా॥ 4 నుంచి 4-45 వరకు) సామూహిక ప్రార్థన (సా॥ 5 నుంచి 5-15 వరకు) తదనంతరం ఉపన్యాసాలు, సభలుజరుపవచ్చు.

యానాంవద్ద దొంగసారా స్వాధీనం

కాకినాడ, జనవరి 10: ఈ 8 నాటి వేకువను 2 గంటలప్పుడు యానాం సరిహద్దుగ్రామంలో నీలపల్లిలో గోదావరినీరాదగా నావలో 8 డబ్బాలు, ఒక జాడీనిండా వున్న కొలుసారాను మద్యనిషేధ శాఖాధికారి కె. నాగేశ్వరరావుగారు తమ సిబ్బంది సహాయంతో పట్టుకొన్నారు. ఆడిషనల్ సూపరింటెండెంటు సబ్ మేజిస్ట్రేటుగారు ఆ సందర్భంలో అరెస్టు అయిన అమిడాడి నారాయణమూర్తి, కొలాడి సదరాజులకు వెరి 6 మాసాల శిక్ష విధించారు.

మర్రిపాడుపోలింగ్ కేంద్రంలో తిరిగిపోలింగు

మద్రాసు, జనవరి 15: ఒంగోలు పార్లమెంటరీద్విసభ్యనియోజకవర్గంలో మర్రిపాడులో 465 నెం. పోలింగు స్టేషను రెండో నెంబరు పోలింగు బూతులో జనవరి 18 న జరపడానికి ఎన్నికాధికారులు ఉత్తర్వు చేశారు. అదే నియోజకవర్గంలో ఆత్మకూరు పోలింగు స్టేషను నెం. 462 ఒకటి రెండు నెం. బూత్‌లలో జనవరి 17 న మళ్లీ ఎన్నిక జరుగుతుంది.

ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం అద్దంకి 51 నెం. పోలింగ్ స్టేషను నాల్గవ బూత్‌లో ఓటు పెట్టేలపై సర్దులు తప్ప అంటించబడినందున జనవరి 17 న మళ్లీ ఎన్నిక జరుగుతుంది.

కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం హాలూరు 245 పోలింగుస్టేషను రెండవ బూతులో ఓటు కౌగిలెలు కలగలుపు వల్ల రెండు కేంద్రాల్లో జనవరి 19 న మళ్లీ ఎన్నిక జరుగుతుంది.

ఆత్మహత్య

వెంకటాచలముదిలి వీధిలో ఒక గౌరవ మేజస్ట్రీలు తల్లి పన్నుకన్న తల్లి అమ్మ (50) అను ఆమె కొన్నాళ్లుగా జబ్బుతో బాధపడుతూ 14 వ తేదీ సాయంత్రం ఇంట్లో ఉరిపోసుకుంది. పంచాయితీదార్లు ఆత్మహత్య అని తీర్పు ఇచ్చారు.

గుంటూరు పుర పరిపాలన

మొత్తంమీద సంతృప్తికరంగా వుందని ప్రభుత్వవ్యాఖ్య

గుంటూరు, జనవరి 12: 1950 - 51 లో ఈ పురపాలనమునూర్చి ప్రభుత్వం దిగువ రిమార్కులు చేసింది.

"శిపుమరణాల సంఖ్యలో తగ్గుదల వున్నప్పటికీ, ప్రకృతి సమయంలో సంభవించిన చావులసంఖ్య నిరుడు 58 అయితే యీఏడు 67 దాకా పెరిగింది. పట్టణంలో మురుగు పారుదల కానీ, పారిశుద్ధ్యతకానీ సంతృప్తికరంగాలేవు. నిరుడు జరిగిన శిశు జననాలలో 89% బాటికి శిక్షణ పొందిన మంత్రసానుల సహాయం లభించింది. ఈ ఏడు 86% మాత్రమే. మెటర్నరీ అసిస్టెంటు నిరుడు 188 సందర్భాలలో సహాయం చేసివుండగా యీ ఏడు 75 సందర్భాలలో మాత్రం సహాయం చేయటం జరిగింది. ఒక్కొక్క మెటర్నరీ అసిస్టెంటు మూలంగా ఏడాదికి కనీసం 144 కేసులలో సైనా సహాయం లభించేటట్లు చూడవలసి వున్నది.

"పట్టణంలో నిర్బంధ ప్రాథమిక విద్య అమలులోకి రాలేదు. చదువు లేకే యీడులోవుండి, చదువులేకుండావున్న పిల్లల సంఖ్య చాలావరకు తగ్గింది. పాఠశాలల్లో విద్యార్థులసంఖ్య పెరిగినప్పటికీ, రోజువారీ హాజరు శాతం 90.6 నుంచి 680.1కి పడిపోయింది.

"దురాక్రమణ విషయంలో ఆమాత్రీయటంలోనూ, పట్టుబుద్ధి వాటివిషయం పరిష్కరించడంలోనూ నిరుటికంటే కొంతి చురుకుదనం కనిపిస్తున్నది. అయినప్పటికీ అపరిష్కృతంగా నిలిచివున్న కేసులు యింకా హెచ్చుగానేవున్నాయి. ఈ విషయంలో కమిషనర్ ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలి.

"పురపాలకసంఘం 78 మైళ్ళపొడవు గల రోడ్లను పోషిస్తున్నది. వీటికి గాను నిరుడు రు. 122,271 మాత్రమే ఖర్చు కాగా యీ ఏడు ఆ ఖర్చు రు. 2,45,261 దాకా పెరిగింది. రోడ్లపై దుమ్ము లేకుండా చేయటానికి పురపాలకసంఘం ఒకప్రణాళికను తయారు చేసుకోవాలి.

"56 కౌన్సిల్ మీటింగ్‌లను సమావేశపరిస్తే, అందులో 13" కోరం లేక వాయిదా పడ్డాయి. పూర్తిగా జరిగిన సమావేశాలలోనైనా హాజరైనవారి శాతం 74 నుంచి 52 కు పడిపోయింది.

"మొత్తంమీద పరిపాలన తృప్తికరంగా నేవున్నా, దురాక్రమణలను పట్టి విచారించే ఆళాఖానాయా వనూళ్లు చేసేవారూ యింకా శ్రద్ధగా పనిచేయవలసివున్నది." (స్వ. వి.)

వ్యతిరేక సాక్ష్యమీయ వచ్చిన వానిపై ఖైదీ దౌర్జన్యం

అనకాపల్లి, జనవరి 12: మొన్న మేజిస్ట్రేటు కోర్టులో విచారణకు తీసుకొనివస్తున్న ఒక ఖైదీ, తనపై సాక్ష్యం యీయవచ్చిన ఒకతనిపై బడి కత్తితో తలపై గాయపరిచాడు. దెబ్బతిన్న వానిని ఆస్పత్రిలోనేర్పి చికిత్సచేస్తున్నారు. (స్వ. వి.)

"మాతృభాషలో పాండిత్యం సంపాదించి మాతృదేశ సేవ చేయండి"

హైద్రాబాదు ఆంధ్ర పారస్వత పరిషత్తు విన్నపము

హైదరాబాదు, జనవరి 14: "ప్రపంచములోని అన్ని దేశముల జనులును తమ మాతృభాషలలో విద్యావంతులై పేరు ప్రతిష్ఠలను పొందినారు. కాని హైదరాబాదులోని తెలుగువారు ఇతర భాషల వ్యామోహములో తల్లిభాషను మరచిపోయినారు. అందువలెనే కొద్ది సంఖ్యలోనున్న ఇతరులు ఎక్కువ సంఖ్యగలఆంధ్రులను నిర్లక్ష్య దృష్టితో చూచుచున్నారు. ఈ దుస్థితిని పోగొట్టుటకై ఆంధ్ర సారస్వత పరిషత్తు నాల్గు నెలల కొకసారి అక్షరాస్యతా పరీక్షను, 6 నెలల కొకసారి ప్రాథమిక, మాధ్యమిక, ప్రవేశ పరీక్ష సంవత్సరమున కొకసారి విశారద పరీక్షను జరుపుచు, రాష్ట్ర, రాష్ట్రేతర ఆంధ్రులలో విజ్ఞానమును, మాతృభాషాభిమానమును పెంపొందించుచున్నది. ఇదివరకు యీ పరీక్షలకు తెలంగాణములోని పల్లె పల్లెలనుండియు, రాష్ట్రేతరములలోని బొంబాయి, బాపట్ల, విద్యావనము, నంద్యాల మొదలగు చోట్లనుండియు వేలకొలది విద్యార్థులు కూర్చుండి ఉత్తీర్ణులగుచున్నారు. ప్రభుత్వముకూడ ప్రాంతీయ భాషలను పోత్సహించుచు ఇకమీద సర్కార్ వ్యవహారములన్నియు ప్రజల మాతృభాషలోనే జనులకు నిచ్చియించినది. దీనిని గమనించి ఆంధ్రులు, ఆంధ్రప్రాంతీయులు యీవిషయములో వెనుకబడకుండ తమ భాషను స్వీకరించవలెనని కోరుచున్నాము. ప్రసిద్ధ ఆంధ్ర నగరమని పేరుపొందిన హైదరాబాదు నగరములోని వారు యీపరీక్షలవల ఇంతవరకు లాభిస్తూనే గుచున్నట్లు, యీ సారికూడ ప్రతి వ్యక్తి మరొక వ్యక్తిని పరీక్షలలో పాల్గొనుటకై ప్రోత్సహించి మాతృభాషాభిమానమును పెంపొందింపకొనవలెనని విన్నవించుచున్నాము. అని హైదరాబాదు ఆంధ్రపారస్వతి పరిషత్తు నిర్వాహకులు విన్నవిస్తున్నారు.

పాలస్తీనా సమస్య పరిష్కార ప్రయత్నం

సమితి రాయబార సంఘ కాల పరిమితి పొడిగింపు

పారిస్, జనవరి 16: సమితి లోగడ నియమించిన పాలస్తీనా సద్భావ రాయబార సంఘం ఇంతవరకు, ఇజ్రాయేలు పొత్తు కుదర్చలేక పోయినదిలో అయినప్పటికీ ఆ ఉభయ పక్షాలమధ్య విభేదాలు తొలగించి సమాధానం కుదర్చడానికి ప్రయత్నించే నిమిత్తం ఆ సంఘం కాల పరిమితి పొడిగించడానికి ఐక్యరాజ్యసమితి ప్రత్యేక రాజకీయసంఘం నేడు నిశ్చయించినది.

పాలస్తీనా సద్భావ రాయబార సంఘం కాల పరిమితి పొడిగించడానికి, సభ్యుల సంఖ్యను మూడు నుండి ఏడుకు పెంచడానికి పాలుగు రాజ్యాలు సమష్టిగా ప్రతిపాదించిన తీర్మానాన్ని ప్రత్యేక రాజకీయ సంఘం ఆమోదించినది.

అణుశక్తి కంట్రోలు

కార్యాత్తి ప్రతిపాదనపై అచిసన్ తీవ్ర విమర్శ

వాషింగ్టన్, జనవరి 16: సోవియట్ ప్రతినిధి ఆండ్రే వైషిన్‌స్కీ సమితిలో ప్రతిపాదించిన అణుశక్తి కంట్రోలు పథకాన్ని త్రోసిపారవేస్తూ పాడిపడి పోయిన వాటిని దుమ్ముదులిపి, తిరుగా వైషిన్‌స్కీ ప్రతిపాదించారని అమెరికా స్టేట్ కార్యదర్శి డీన్ అచిసన్ విమర్శించారు.

నేడు జరిగిన ప్రతికాలిలేఖరుల సమావేశంలో వైషిన్‌స్కీ పథకాన్ని పరామర్శిస్తూ ఆయన దానిలో రెండు ప్రతిపత్తులను పేర్కొన్నారు. (1) సమితి ఇంతకుముందే ఒక నిరాయుధీకరణ పథకాన్ని అంగీకరించడం, దాన్ని అమలుజరపడానికి ఒక కమిషన్‌ను ఏర్పాటుచేయడం అన్నీ చేసి వేసింది.

ట్యూనీసియాకు స్వపరిపాలన కావాలి

భద్రతామండలికి ట్యూనీసియా మంత్రుల విజ్ఞప్తి

పారిస్, జనవరి 14: ట్యూనీసియాకు స్వపరిపాలనాధికారము నొసంగవలెనని కోరుచు ఫ్రెంచి ప్రభుత్వంతో ట్యూనీసియా ప్రభుత్వ మంత్రులు జరిపిన సంప్రతింపులు రాయబారాలు విఫలమైనందున ట్యూనీసియాకు స్వపరిపాలనాధికారము నొసంగవలెనను విజ్ఞాపనవిషయమై యోచించవలెనని భద్రతామండలిని ట్యూనీసియా మంత్రులు కోరారి. ఇందు కొరకై వ్యవహారిత్యా ఒక ప్రత్యేక దూత భద్రతామండలి యెదుట దాఖలు చేశారు.

అమెరికాలో విమాన వాహక నౌకలనిర్మాణం

వాషింగ్టన్, జనవరి 13: "అమెరికా నౌకాబలం పది 60,000 టన్నుల విమానవాహక నౌకలను నిర్మించడానికి ఏర్పాట్లుచేస్తున్నది. వాటిలో కొన్నిటిని పరమాణుశక్తి సహాయంతో నడిపించడానికి వీలుగా నిర్మించడం జరుగుతుంది." అని నౌకాశాఖ కార్యదర్శి కింబాల్ గతిరాత్రి ప్రకటించారు.

అత్యధిక ఏడాదికి ఒకటి చొప్పున అయినా ఈ రకం నౌకలు నిర్మించడం జరుగుతుందని ఆయన సూచించారు. అమెరికా నౌకాబలాభివృద్ధి గురించి చెబుతూ, 1950 జూన్ తరువాత 500 నౌకలకుపైగా నౌకాసైన్యంలో చేరినవని కింబాల్ ప్రకటించారు. వచ్చే జూలై నెలలోగా అమెరికన్ నౌకాసైన్యంలో 750 నౌకలు ఉంటాయని అభిజ్ఞవర్గాలవారు చెబుతున్నారు.

ఘనసారచందిని

ఎరుపు, తెలుపు, పసిమి, దుమ్మగల త్రిల కుసుమవ్యాధులను ఖండించును సీసా 2/4, అనుపానమునకు వందిని అత్తరు సీసా రు 1/- పోస్టేజి ప్రత్యేకం వి. ఏ. అండ్ కంపెనీ, ఆయుర్వేద సమాజము. పెరిదేపి (నెల్లూరు జిల్లా)

చేడి చూడండి!

శ్రీలక్ష్మి	—	విజయవాడ
మిసర్వా	—	విశాఖపట్టణం
మిసర్వా	—	విజయనగరం
మిసర్వా	—	రాజమండ్రి
పూర్ణ	—	కాకినాడ
కేసరి	—	ఏలూరు
స్వామిజీ	—	భీమవరం
బృందావన్	—	బందరు
సరస్వతి	—	గుంటూరు
సత్యనారాయణ	—	తెనాలి
న్యూటాకీస్	—	నెల్లూరు
పారమౌంట్	—	సికింద్రాబాద్
సాగర్	—	హైద్రాబాద్
విక్టర